RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

04 ఫిబ్రవరి 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:209



## అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, ఫిబ్రవరి 03: జీహెచ్ఎంసీ పరిధిలో అహ్లాదక వాతావరణం కల్పించేందుకు పెద్ద ఎత్తున బ్యూటిఫికేషన్, పార్కుల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం పంజాగుట్ట ఎన్.ఎఫ్.సి జంక్షన్ వద్ద రూ.10.09 కోట్ల వ్యయంతో చేపట్టి వివిధ అభివృద్ధి పనులను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

జూబ్లీహిల్స్ రోడ్ నెం.10 లో రూ. 32 లక్షలతో చిల్డ్రన్ లెర్నింగ్ అండ్ ప్లే పార్కు, రూ. 2.82 కోట్లతో ఎన్.ఎఫ్.సి జంక్షన్ అభివృద్ధి, రూ. 3.80 కోట్లతో పంజాగుట్ట ఫ్లైఓవర్ బ్యూటిఫికేషన్, రూ.3.15 కోట్లతో సోమాజిగూడ జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... నగర ప్రజలకు అహ్లాదకర వాతావరణం కల్పించేందుకు జీహెచ్ఎంసీ వ్యాప్తంగా జంక్షన్ల అభివృద్ధి, ఫ్లైఓవర్ల కింద వర్టికల్ గార్డెన్ ల ఏర్పాటు, భావితరాలకు స్ఫూర్తి నిచ్చే విధంగా పెయింటింగ్ వేయడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్



ఇమేజ్ ను మరింత పెపొందించే విధంగా జంక్షన్లను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. త్రాగునీరు, వీధి దీపాలు, శానిటేషన్ సమస్యలను ఎప్పటికప్పుడు రివ్యూ చేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో నీటి సరఫరా మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర ప్రజలు సూచనలు సలహాలు ఇస్తే మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... నగరంలో బ్యూటిఫికేషన్ పనులతో పాటు శానిటేషన్ ను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా ఎన్ ఫోర్స్ మెంట్ విభాగంతో గట్టి నిఘా ఏర్పాటు చేసి నివారించడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు సుమారు 42 లక్షల రూపాయలను ఛలాన్ వేయడం జరిగిందని తెలిపారు. కమర్షియల్ కాంప్లెక్స్, వ్యాపార సముదాయాల వద్ద డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జీవీపీలను శాశ్వతంగా తొలగించేందుకు బిన్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిల సహకారంతో శానిటేషన్ పై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, సోమాజీగూడ కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, ఎస్.ఇ రత్నాకర్, ఈఈ లు విజయ్ కుమార్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యూపీఏ అయినా, ఎన్డీఏ అయినా దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేక పోయారు:రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3యూపీఏ అయినా, ఎన్?డీఏ అయినా దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేక పోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. యువతకు ఉపాధి గురించి స్పష్టమైన సమాధానాలను యూపీఏ లేదా ఎన్డీఏ ఇవ్వలేదని తెలిపారు. లోక్?సభలో రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడారు. గత బడ్జెట్ సమయంలో ప్రస్తావించిన అంశాలనే ఈసారి కూడా రాష్ట్రపతి వల్లెవేశారని వివరించారు. గతంలో ప్రభుత్వం చేసిన పనుల జాబితానే మళ్లీ మాట్లాడారని తెలిపారు. 'చెప్పాలంటే రాష్ట్రపతి ప్రసంగం లాండ్రీ లిస్ట్ చదివినట్లుగా ఉంది' అని అన్నారు. మోదీ విఫలమయ్యారు

మేకిన్ ఇండియా మంచి ఆలోచనే కానీ, కార్యాచరణలో మోదీ విఫలమయ్యారనేది స్పష్టంగా అర్థమవుతోందని విమర్శించారు. మన దేశం ఉత్పత్తులను నిర్వహించడంలో విఫలమై, ఆ రంగాన్ని చైనాకు అప్పగించిందని వివరించారు. ఇప్పుడు పూర్తిగా ఉత్పత్తిపై దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎంతో కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా ఆధారంగా పనిచేస్తుందనీ, అయితే ఉత్పత్తి వ్యవస్థ నుంచి వచ్చే ప్రతి ఒక్క డేటా చైనాదేనని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణలో జనగణనపై సర్వే నిర్వహించినట్లు తెలిపినారు , రాష్ట్రంలో దాదాపు 90 శాతం దళితులు, గిరిజనులు, వెనుకబడినవారు, మైనారిటీలు ఉన్నారని వెల్లడించారు. వారి హక్కుల కోసం దేశవ్యాప్తంగా జనగనణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

చైనా- భారత భూభాగాలను ఆక్రమించింది

'చైనా మన భారత భూభాగంలోని దాదాపు 4000 చదరపు కిలోమీటర్లలోకి చొచ్చుకువచ్చిందని భారత సైన్యం చెబుతోంది. అయితే ఈ నిజాన్ని ప్రధాని మోదీ ఒప్పుకోవడం లేదు' అన్నారు. దీంతో లోక్?సభ స్పీకర్ ఓం బిర్లా, "మీరు చెబుతున్న దానికి ఆధారాలు ఉంటే సభకు సమర్పించాలని" రాహుల్‌కు సూచించారు.

## మహా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...






**సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ టీపీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం అనా పైసా ఇవ్వకుండా రాష్ట్రాన్ని విస్మరించింది..

నేడు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహా నిరసన చేయడం జరుగుతుంది..

బిజెపి ప్రభుత్వం ఎన్నికలు ఎక్కడ ఉంటే ఆ రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయిస్తుంది..

బీహార్, ఢిల్లీలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రాలకే పెద్ద పీట వేస్తోంది..

కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రనికి మొండి చేయి చూపెడుతుంది..

నిన్నటి రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై నిరసన వ్యక్తం చేశారు..

రాష్ట్రంలోని 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్ర ఉన్న కేంద్రప్రభుత్వం చేసిన దానికి సిగ్గుపడాలి...

8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చేతకానితనం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది

కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కేవలం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు తీసుకెళ్తుంది..

బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులు ఒక్కసారన్న కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి మా తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వండి అని అడిగిన పాపనపోలేదు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బేషాజాలకు పోకుండా ఒక సభలో నరేంద్ర మోడీని తెలంగాణ రాష్ట్రనికి పెద్దన్న పాత్ర పోషించాలని కోరారు..

బయ్యారం ఉక్కు కర్మగారాన్ని పట్టించుకోకుండా పక్క రాష్ట్రంలో విశాఖ స్టీల్ గురించి మాట్లాడతారు..

పాలమూరు రంగారెడ్డికి నిధులు ఇవ్వమంటే వాళ్లు పోలవరం గురించి మాట్లాడుతారు..

ప్రజా ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు..

మహానగరలు అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుంది..

హైదరాబాద్ విశ్వ నగరంగా ముందుకు పోతుంది కనీసం ఒక్క రూపాయి కూడా హైదరాబాద్ అభివృద్ధి కేటాయించలేదు...

మహిళా మంత్రిగా నిర్మల సీతారామన్ మహిళ లోకాన్ని విస్మరించింది...

పేదలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదు

మన రాష్ట్రం నుండి లక్షల కోట్లు పన్నుల రూపంలో తరలించకపోతున్న రాష్ట్రానికి నిధులు కేటాయించడం లేదు..

బిజెపి ఎంపీ కేంద్రమంత్రుల వైఫల్యానికి నిదర్శనమే రాష్ట్రానికి నిధులు కేటాయించలేకపోవడం...

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో అన్ని వర్గాల వారికి తమ ప్రాధాన్యత కల్పిస్తాం...

గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా ప్రజా ప్రభుత్వం ఆడంబరాలకు పోవడం లేదు...

వాస్తవానికి దగ్గరగా ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం..

కేంద్రాన్ని సహకరించాలని ఎన్నిసార్లు కోరిన పట్టించుకోవడం లేదు...

బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో పతనం తప్పదు...

బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్న

## ప్రజావాణి సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదు: కమిషనర్ ఇలంబర్తి

### జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 130 ఆర్జీలు




హైదరాబాద్, ఫిబ్రవరి 03: ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విన్నపాల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి అక్కడిక్కడే పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగర ప్రజల సమస్య పరిష్కారానికి అధికారులు విశేష కృషి చేయాలన్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యల పై ఎన్ని రోజుల్లో పరిష్కారం చేస్తారో అర్జీదారునికి లిఖిత పూర్వకంగా సమాధానం పంపించాలని అధికారులను ఆదేశించారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కమిషనర్ తో పాటుగా టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు, అడిషనల్ కమిషనర్ లకు తమ ఆర్జీలను అందజేశారు.ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 4 విన్నపాలు రాగా,సత్వర పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 44 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 22, ట్యాక్స్, ఎఫ్.ఏ విభాగాలకు 4 చొప్పున, ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్) 3, శానిటేషన్, వెటర్నరీ, ఎస్టేట్స్, హౌసింగ్ విభాగాలకు రెండు ఫిర్యాదుల చొప్పున రాగా, ల్యాండ్ అక్విజిషన్, అడ్మిన్, యు.బి.డి విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 86 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 45, సికింద్రాబాద్ జోన్ లో 10, శేరిలింగంపల్లి జోన్ లో 20, చార్మినార్ జోన్ లో 6, ఎల్బీనగర్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో 1 ఆర్జీలు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు శివ కుమార్ నాయుడు, యాదగిరి రావు, గీత రాధిక, అడిషనల్ సి సీ పీ గంగాధర్, ప్రదీప్, వాటర్ వర్క్స్ జిఎం సాయి రమణ, హౌసింగ్ ఎస్ ఈ కృష్ణారావు, ఈ ఈ రాజేశ్వర్ రావు, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, ఎస్టేట్ ఆఫీసర్ ఉమా ప్రకాష్, వాల్యుయేషన్ అధికారి మహేష్ కులకర్ణి, ఓఎస్ డి అనురాధ, ఏ ఎం సీ లు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నేటితో 70 వసంతాల పూర్తి

## ప్రపంచ రాతి నిర్మాణాల ప్రాజెక్టుల్లోకెల్లా ప్రథమస్థానం

ప్రపంచప్రఖ్యాతి గాంచిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు శంకుస్థాపన జరిగి నేటి (డిసెంబర్ 10)తో 69 వసంతాలు పూర్తిచేసుకుంది. ఆంధ్రరాష్ట్ర అన్నపూర్ణగా రైతులపాలిట కల్పతరువుగా విరాజిల్లుతున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10న డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనకు ప్రముఖ ఇంజనీర్ కేఎల్ రావు, ముత్యాల జమీందార్ మహేశ్వరప్రసాద్ ఆలోచనలు మూలంగా చెప్పవచ్చు. ప్రాజెక్టు నిర్మాణానికి వేలాది మంది శ్రమజీవుల శ్రమశక్తి, వందలాది మంది ప్రాణార్పణలు నేటికీ మరువలేనివి. ఈ ప్రాజెక్టు నిర్మాణం 1970లో పూర్తయింది. డ్యాం నిర్మాణ దశలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు మొట్టమొదటి చీఫ్ ఇంజనీరుగా పనిచేసిన మీర్‌జాఫర్ అలి నిబద్ధత కొనియాడదగింది. ప్రపంచ రాతినిర్మాణాల ప్రాజెక్టుల్లోకెల్లా నాగార్జునసాగర్ డ్యాం పొడవు, ఎత్తుల్లో ప్రథమస్థానంలో ఉండడం విశేషం! నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ఇది 285 చ.కి.మీ. విస్తీర్ణం కలిగి 408 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని కలిగివుంది. గత 44 ఏళ్లుగా వచ్చిన వరదలకు రిజర్వాయర్‌లో పూడిక చేరడంతో సాగర్‌లో నీటి నిల్వ సామర్థ్యాన్ని 312 టీంఎసీలుగా ప్రభుత్వం నిర్ధారించింది. అంటే సుమారు 96 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని రిజర్వాయర్ కోల్పోయింది.

జవహర్ కెనాల్ కుడికాలువకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1956 అక్టోబర్ 10న శంకుస్థాపన చేశారు. అనంతరం ఈకాలువకు అ ప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న నీటిని విడుదలచేసి జాతికి అంకితమిచ్చారు. దీనిని జవహర్ కెనాల్ అని పిలుస్తారు. ఈ కాలువ గుంటూరు, ప్రకాశం జిల్లా లో సుమారు 203కి.మీ. ప్రవహిస్తూ రైతన్నల ఆశాజ్యోతిగా వెలుగొందుతోంది. ఈ కాలువ కింద 11.74 లక్షల ఎకరాలకు నీరందుతోంది. ఈ కాలువ కింద ఆయకట్టును 22 బ్లాకులుగా విభజించారు. వీటికి 9 బ్రాంచ్ కెనాల్స్ కలిగి 5342 కి.మీ. పంటలకు నీటిని అందిస్తోంది. దీనికితోడు ఫీల్డ్‌చానల్స్ ద్వారా 14,400 కి.మీ. పంటలకు నీరు అందుతోంది.

లాల్‌బహుదూర్ కెనాల్ జై జవాన్.. జై కిసాన్ అని నినాదించిన మాజీ ప్రధాని లాల్‌బహుదూర్ శాస్త్రి జ్ఞాపకార్థం సాగర్ ఎడమ కాలువకు లాలా బహుదూర్ కెనాల్ అని నామకరణం చేశారు. ఈ కాలువకు 1959లో అప్పటి రాష్ట్ర గవర్నర్ భీమ్‌సేన్ సచార్ శంకుస్థాపన జరుపగా కుడి కాలువతోపాటే ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీటిని అందిస్తోంది. మొత్తం 297కి.మీ. పరిధిలోని పొలాలకు సాగునీరు అందుతోంది. దీనికున్న 7బ్రాంచ్ కాలువల ద్వారా 7722 కి.మీ., ఫీల్డ్ చానల్స్ ద్వారా 9654 కి.మీ. పంట పొలాలను సస్యశ్యామలం చేస్తుంది. వీటికితోడు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలయ్యే నీటితో కృష్ణాడెల్టా ప్రాంత రైతులకు పంట లు పండించేందుకు ఉపయోగకరంగా ఉంది.

జలవిద్యుత్కేంద్రాలు నాగార్జునసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుగా సేద్యపు నీటినే కాకుండా జలవిద్యుదుత్పత్తి చేసే కేంద్రంగా కూడా ప్రాధాన్యం పొందింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై నిర్మించిన 410 మెగావాట్ల ప్రధాన జలవిద్యుత్కేంద్రం, కుడి కాలువపై 90 మెగావాట్ల జలవిద్యుత్కేంద్రం, ఎడమ కాలువపై 60మెగావాట్ల జలవిద్యుత్కేంద్రాలను నిర్మించారు. వీటికితోడు కుడికాలువపై హైడల్ పవర్ ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ రాష్ట్రంలో సాగు, తాగునీటితోపాటు విద్యుత్ కొరతను కూడా తీరుస్తోంది. అందుకే దీనిని బహుళార్థ సాధక ప్రాజెక్టు అని కూడా అంటారు.

ప్రపంచ పర్యాటక కేంద్రంగా... నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక కేంద్రంగా కూడా పేర్గాంచింది. కృష్ణానది లోయలో మహాయాన బౌద్ధమత విస్తరణకు ఆచార్య నాగార్జునుడు నెలకొల్పిన యూనివర్సిటీ ప్రపంచంలో బౌద్ధ మత వ్యాప్తికి ఎంతో దోహదం చేసింది. క్రీస్తు శకం రెండవ శతాబ్ధంలోని శాతవాహన కాలంనాటి జీవనశైలి, మూడవ శతాబ్ధం నాటి ఇక్ష్వాకుల రాజధానిగా విజయపురి ప్రసిద్ధి చెందింది. ప్రపంచంలోని ఏకైక ఐలాండ్ మ్యూజియంగా ఉన్న నాగార్జునకొండ, అనుపు, ఎత్తిపోతల, ప్రధాన జలవిద్యుత్కేంద్రాలను, కుడి, ఎడమ కాలువలను, మోడల్ డ్యాంను చూసేందుకు ప్రతిరోజూ వందలాది మంది దేశవిదేశీ పర్యాటకులు నాగార్జునసాగర్ రావడంతో ఇది ప్రపంచ పర్యాటక కేంద్రంగా భాసిల్లుతోంది.

చనాగార్జున సాగర్ ప్రాజెక్టు .....

10 వేల మంది కూలీల ప్రాణ త్యాగం..

కొన్ని వేల మంది నిరంతర కృషి...

తెలుగుజాతి స్వప్నసాకారం..

నల్గొండ ల వరం...

ప్రపంచంలో నే మానవ నిర్మిత రాతి కట్టడం...

నాగార్జున సాగర్.

కృష్ణా నదిపై నిర్మించబడ్డ ఆనకట్టల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు (%చీఘస్త్రఘతీయబఖ ఘస్త్రఘతీ% ) అతి పెద్దది. ఇది ఒక బహుళార్థసాధక ప్రాజెక్టు. తెలంగాణలో నల్గొండ జిల్లా నందికొండ వద్ద నిర్మించిన ఈ ఆనకట్టను మొదట్లో చనందికొండ ప్రాజెక్టు అని పిలిచేవారు. ఈ ప్రాంతానికున్న చారిత్రక ప్రాధాన్యం వలన ఈ ప్రాజెక్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని పేరుపెట్టారు.

నందికొండ గ్రామం నల్గొండ జిల్లా పెద్దవూర మండలంలో ఉంది. ప్రాజెక్టు నిర్మాణానంతరం నాగార్జునసాగర్‌గా ప్రసిద్ధి చెందింది. నాగార్జునసాగర్ పట్టణము మూడు భాగములుగా విభజించబడింది. ఆనకట్టకు దక్షిణాన విజయపురి సౌత్ (వీ.పీ.సౌత్) (గుంటూరు జిల్లా), ఆనకట్ట దాటిన వెంటనే ఉత్తరాన పైలాన్ (నల్గొండ జిల్లా), ఉత్తరాన కొండ మీద హిల్ కాలనీ (నల్గొండ జిల్లా) ఉన్నాయి...

సాగర్ డ్యామ్ విశేషాలు... :-

మొత్తం రాతి కట్టడం పొడవు - 4,756 అడుగులు

ఎడమ వైపు మట్టికట్ట పొడవు - 8,400 అడుగులు

కుడి వైపు మట్టి కట్ట పొడవు - 2,800 అడుగులు

మొత్తం ఆనకట్ట పొడవు - 15,956 అడుగులు

రేడియల్ క్రస్ట్ గేట్లు - 26

ఒక్కొక్క దాని ఎత్తు, పొడవు - 4,445 అడుగులు

గరిష్ఠ నీటి మట్టం - 590 అడుగులు

డెడ్ స్టోరేజీ లెవల్ - 490 అడుగులు

సాగర్ వద్ద సముద్ర మట్టం - 246 అడుగులు

స్పిల్‌వే వరకు డ్యామ్ ఎత్తు - 546 అడుగులు

రిజర్వాయరు వైశాల్యం - 110 చదరపు మైళ్ళు

జల విద్యుదుత్పాదన కేంద్రాలు..

ప్రధాన జలవిద్యుదుత్పాన కేంద్రం - 1

110 మెగావాట్లు - 7

సగటున ఏడాదికి విద్యుదుత్పాదన - 1,230 మిలియన్ యూనిట్లు

కుడి కాల్వ జలవిద్యుదుత్పాదన కేంద్రం 3130 మెగావాట్లు

సగటున ఏడాదికి విద్యుదుత్పాదన - 292 మిలియన్ యూనిట్లు

ఎడమ కాల్వ జలవిద్యుదుత్పాన కేంద్రం - 230 మెగావాట్లు

సగటు విద్యుదుత్పాదన - 127 మిలియన్ యూనిట్లు

డ్యామ్ నిర్మాణంలో ముఖ్యమైన సంఘటనలు... :-

1903 - కృష్ణానదిపై డ్యామ్ నిర్మాంచాలన్న ఆలోచన

1-4-1954 - ఆలోచనకు తుదిరూపం

10-12-1955 - ప్రాజెక్టుకు శంకుస్థాపన

10-2-1956 - డ్యామ్ నిర్మాణ పనులు ప్రారంభించింది.

5-1967 - స్పిల్‌వే వరకు డ్యామ్ నిర్మాణం పూర్తి

4-8-1967 - ఎడమ కుడి కాల్వలకు నీటి విడుదల

15-5-1968 - రాతి కట్టడానికి ఆఖరి రాయి వేసిన రోజు

17-10-1974 రిజర్వాయరు 590 అడుగుల వరకు నింపిన తేదీ

డ్యామ్ నిర్మాణంలో నమ్మలేని నిజాలు...బీ- నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణానికి అయిన ఖర్చు కేవలం 73 కోట్ల రూపాయలు మాత్రమే రోజుకు 45వేల మంది కార్మికులు 12 ఏళ్ళపాటు శ్రమించి ప్రాజెక్టు నిర్మించారు.

సుమారు 10వేల మంది కార్మికులు మృతి చెంది ఉండవచ్చని అంచనా జలాశయం విస్తీర్ణంలో ప్రపంచంలోనే మూడవ స్థానం ఆక్రమించింది. రాతి కట్టడాలలో ప్రపంచంలోనే మొదటి స్థానం నీటి విడుదలలో సాగర్ కుడి కాల్వ ప్రపంచంలో మొదటిది పురావస్తు తవ్వకాలలో బుద్దుని ధాతువు(శరీరంలో ఒక భాగం) సాగర్ రిజర్వాయరు ప్రాంతంలో లభించింది. ప్రస్తుతం నాగార్జున కొండ మ్యూజియంలో భద్రపరిచారు.

ఆయకట్టు వివరాలు :-

ప్రాజెక్టు కింద 5 జిల్లాల్లో తయారైన ఆయకట్టు వివరాలు ఇలా ఉన్నాయి.

కుడి కాలువ:-

| జిల్లా ఆయకట్టు, | ఎకరాల్లో |
|---|---|
| గుంటూరు జిల్లా | 6,68,230 |
| ప్రకాశం జిల్లా | 4,43,180 |
| మొత్తం | 11,11,410 |

ఎడమ కాలువ:-

| జిల్లా ఆయకట్టు, | ఎకరాల్లో |
|---|---|
| నల్గొండ జిల్లా | 3,72,970 |
| ఖమ్మం జిల్లా | 3,46,769 |
| కృష్ణా జిల్లా | 4,04,760 |
| మొత్తం | 11,24,500 |
| పెద్ద మొత్తం | 22,35,910 |

ప్రాజెక్టు గణాంకాలు

డ్యాము పొడవు: 15,956 అ. (4863.388 మీ.)

ప్రధాన రాతి ఆనకట్ట పొడవు: 4756 అ. (1449.628 మీ)

మొత్తం మట్టికట్టల పొడవు: 11,200 అ. (3413.76 మీ.)

ఎడమ మట్టికట్ట పొడవు: 8400 అ. (2560.32 మీ.)

కుడి మట్టికట్ట పొడవు: 2800 అ. (853.44 మీ.)

మొత్తం క్రెస్టుగేట్ల సంఖ్య: 26

కుడి కాలువ పొడవు: 203 కి.మీ.

ఎడమ కాలువ పొడవు: 179 కి.మీ.

జలాశయ సామర్థ్యం

నాగార్జున సాగర్ జలాశయం

పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం: 408 టి.ఎం.సి. (శతకోటి ఘనపుటడుగులు-థౌజండ్ మిలియన్ క్యూబిక్ ఫీట్)

కనీస స్థాయి నిల్వ: 213 టి.ఎం.సి.

విద్యుదుత్పత్తి సామర్థ్యం

నాగార్జున సాగర్ జలాశయము

విద్యుదుత్పత్తికై నాగార్జున సాగర్ ప్రాజెక్టులో మూడు కేంద్రాలున్నాయి. వీటి మొత్తం ఉత్పాదక సామర్థ్యం 960 మె.వా. (మెగా వాట్లు)

నది దిగువకు నీరు విడుదలయ్యే చోట నిర్మించిన కేంద్రంలో: 810 మె.వా.,

కుడి కాలువకు నీరు విడుదలయ్యే చోట: 90మె.వా.,

ఎడమకాలువకు నీరు విడుదలయ్యే చోట: 60 మె.వా.

ఉత్పత్తి సామర్థ్యం గల కేంద్రాలు ఉన్నాయి.

ఆధునిక ప్రపంచములోని మానవనిర్మిత నీటిపారుదల ప్రాజెక్ట్ లలో "అత్యద్భుతమైన" నిర్మాణం నాగార్జునసాగర్ డ్యాం. ఈప్రాజెక్ట్ నల్గొండ..గుంటూరు జిల్లాల సరిహద్దులలో నిర్మించబడినది. 1955 డిసెంబరు 10 వ తేదీ మన మొదటి ప్రధానమంత్రి శ్రీజవహర్ లాల్ నెహ్రూ గారు ఈప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారు. 1967 వ సం.లో నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చేత ఈడ్యాం ప్రారంభించబడినది.

ఈ అద్భుత నిర్మాణం ఎత్తు 124 మీటర్లు. పొడవు 1550 మీటర్లు. ఈడ్యాం నిర్మాణానికి అయిన మొత్తం ఖర్చు 132 కోట్ల రూపాయలు. దీనికి చీఫ్ ఇంజనీరు గా కృష్ణా జిల్లా కు చెందిన కె.యల్ రావు గారు పనిచేశారు.

1964 సం.లో తీసిన "రాముడు భీముడు" సినిమాలో యన్.టి.రామారావు గారితో చిత్రీకరించిన "దేశమ్ముమారిందోయ్.. కాలమ్ము మారిందోయ్.." అను పాట నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణసమయంలో అక్కడే షూ టింగ్ చేశారు.

# గోవిందునికి అరుదైన విరాళం

### వెంకన్నకు కానుకగా ఆదా చేసిన ప్రతి పైసా
### ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.50 లక్షలు విరాళం
### దాత మోహనను అభినందించిన టీటీడీ అదనపు ఈవో




తిరుమల, ఏడుకొండల్లో కొలువైన వెంకన్నకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్నారు. వారు టీటీడీకి చెందిన వివిధ ట్రస్టులు, పథకాలకు విరాళాలు ఇస్తారు. అలాగే పేదల కోసం టీటీడీ నిర్వహించే దాతృత్వ కార్యకలాపాలల్లోనూ భాగస్వాములుగా ఉంటారు. అయితే సోమవారం శ్రీవారికి అందిన విరాళం చాలా అరుదైనదిగా నిలిచిపోయింది. భారత్ సహా పలు దేశాల్లో విపత్తు అధికారిగా సేవలు అందించిన ఓ మహిళ, తన జీవితంలో ఆదా చేసిన ప్రతి పైసాను వెంకన్నకు కానుకగా సమర్పించారు. టీటీడీ విద్యా సంస్థల్లో చదువుతున్న అనాథ, పేద పిల్లల సంక్షేమం కోసం ఈ విరాళాన్ని వినియోగించనున్నారు.


రేణిగుంటకు చెందిన సి.మోహన భారతదేశంతో పాటు కాసావో, అల్బేనియా, యెమెన్, సౌదీ అరేబియాలలో అభివృద్ధి - విపత్తు నిర్వహణ రంగాలలో వివిధ హోదాల్లో పనిచేశారు. ఉద్యోగరీత్యా ఆమె ఎక్కడ పనిచేస్తున్నా, గోవిందుని నామస్మరణను మాత్రం మర్చిపోలేదు. అంతేకాదు, తన వృత్తిజీవితంలో ఆదా చేసిన ప్రతి రూపాయిని శ్రీవారికి కానుకగా ఇవ్వాలని నిర్ణయించారు. ఆ విధంగా ఆదా చేసిన రూ.50 లక్షలను టీటీడీకి చెందిన శ్రీ వెంకటేశ్వర సర్వ శ్రేయాస్(ఎస్వీ బాలమందిర్) ట్రస్ట్‌కు ఇచ్చారు. ఆ మొత్తాన్ని డీడీ రూపంలో తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరికి అప్పగించారు. ఆమె దాతృత్వాన్ని వెంకయ్య చౌదరి కొనియాడారు. మూడున్నర దశాబ్దాలకుపైగా తన వృత్తి జీవితంలో సంపాదించిన ధనాన్ని, గోవిందుడి కృపతో అనాథలు, పేదలకు ఉపయోగపడాలనే ఆమె నిర్ణయం ప్రశంసనీయమని అన్నారు.

సునామీ విధ్వంసం సమయంలో శ్రీమతి మోహన ధైర్యసాహసాలతో తన సేవలు అందించారు. 1982-94 మధ్య పలు దేశాలలో అనేక భూకంపాలు, తుఫానులు కలిగించిన కష్టాల్లో కూడా ఐక్యరాజ్యసమితి, అమెరికా, బ్రిటిష్ ఛారిటీలతో కలిసి పనిచేసి ప్రజలకు తన వంతు సాయం అందించారు. ఇప్పుడు కూడా శ్రీవారి ద్వారా పేద ప్రజలకు తన సంపాదన ఉపయోగపడాలని భావించి, అరుదైన విరాళాన్ని అందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీవీ సుందర్ పోటి

కాకినాడ ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా జీవి సుందర్ పోటీ చేయనున్నారు. ఈవిషయాన్ని సుందర్ తండ్రి అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ సోమవారం కాకినాడలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు..ఈసందర్భంగా హర్షకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత,గత ప్రభుత్వాలు ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చాయని తాను తొలినాటి నుంచి ఈఅన్యాయాన్ని ప్రశ్నించేతత్వం ఉండడంతో తన రెండవ కుమారుడు సుందర్ను పట్టబద్రుల స్థానానికి పోటీలో నిలిపానన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి జీవి సుందర్ మాట్లాడుతూ తన ముందు పనిచేసిన వారి గురించి తెలుసుకున్నానని వారు ఉద్యోగ సమస్యలపైనే మాట్లాడారే తప్పా పట్టభద్రుల గురించి ప్రస్తావించలేదన్నారు. తాను సొంతంగా పట్టభద్రులకు ఉపయోగపడే మేనిఫెస్టోను తయారు చేసుకున్నానని విద్యా,ఉపాధి, హామీలపై దృష్టి సారిస్తానన్నారు.ఇంతకుముందు సీఎంలు పనిచేసిన చంద్రబాబు, జగన్ ఇద్దరు నిరుద్యోగులను,పట్టభద్రులను మోసం చేశారన్నారు. తనను గెలిపించాలని సుందర్ అభ్యర్థించారు. అనంతరం మేనిఫెస్టో కాపీని విడుదల చేశారు...

# నడక దారిలో టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు





తిరుమల,అలిపిరి నడక మార్గంలోని మోకాలి మిట్ట వద్ద సోమవారం టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నడక మార్గంలోని మరుగుదొడ్లను పరిశీలించి అక్కడున్న సిబ్బందిని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు మరుగుదొడ్లను పరిశు భ్రంగా ఉంచాలని ఆదేశించారు. అంబులెన్స్ సర్వీసునుపరిశీలించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. తిరుమలకు వస్తున్న భక్తులతో మాట్లాడి నడక దారిలో టీటీడీ ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అభిప్రాయాలు సేకరించారు. అనంతరం తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఈవో తనిఖీలు నిర్వహించారు. అక్కడ భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా అన్న ప్రసాదంపై భక్తుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

### ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని (ఔఆఅ) విజయవంతం చేయండి
### : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్


తిరుపతి, ఈ నెల ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని (ఔఆఅ) విజయవంతం చేయాలని, పిల్లలలో రక్తహీనత తగ్గించి, విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, వారి విద్యా పనితీరును మెరుగుపరచడం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జాతీయ నులిపురుగుల దినోత్సవం (ఔఆఅ) ఫిబ్రవరి 10, 2025న నిర్వహించనున్నారని, ఫిబ్రవరి 17న మాప్-అప్ డే నిర్వహణ ఉంటుందని, ఈ కార్యక్రమంలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ 400ఎఱ టాబ్లెట్ అందించనున్నామని తెలిపారు. నులిపురుగుల నివారణ ద్వారా రక్తహీనత తగ్గించి, విద్యార్థుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, వారి విద్యా పనితీరును మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. స్కూల్స్, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో 100% నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి విద్య, ఐసిడిఎస్, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖల అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, ఆశా, అన్మలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (ఆఓఊూ) డా. బాలకృష్ణ నాయక్, ఆూూ డా. హారిత, పీ ఓ - ఆర్బిఎస్‌కే డా. పద్మావతి, మెడికల్ ఆఫీసర్ డా. అభిజ్ఞ, డీఈఐసీ మేనేజర్ డా. గుణశేఖర్, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ అధికారి, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రాస్ రోడ్స్ లో జగన్



కడప, ఫిబ్రవరి 3, గత ఎన్నికల్లో ఘోర ఓటమి. కుదురుకునే లోపు ఒక్కొక్కరుగా నేతల జంప్. నా అనుకున్న వారు దూరం కావటంతో వైసీపీ అధినేత జగన్.. ఆలోచనలో పడ్డారట. కీలకనేతల రాజీనామాలతో.. పార్టీలో స్తబ్ధత నెలకొందట. వచ్చే ఎన్నికల్లో విజయం ఖాయమని క్యాడర్‌కు భరోసా ఇస్తుంటే.. పార్టీ నడిపించటంలో తనకు తోడుగా ఉన్న ప్రముఖులు వీడటంతో వైసీపీ అధినేత ఇరకాటంలో పడ్డారట. విదేశీ పర్యటన ముగించుకుని.. స్వదేశానికి తిరిగొచ్చిన ఫ్యాన్ పార్టీ అధినేత.. రూట్ మ్యాప్ ఏంటనే చర్చ జోరుగా సాగుతోంది. పార్టీని వీడిన నేతల మాటెలా ఉన్నా.. ఉన్నవారిని ఆయన ఎలా కాపాడుకుంటారోననే సస్పెన్స్ నెలకొంది.వైసీపీకి కీలకనేతల.. వరుస రాజీనామాలు షాక్ ఇస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారంతా సొంతదారి వెతుక్కోవటం.. జఅఖని షేక్ చేస్తోందట. ఫలితాల అనంతరం సైలెంట్ అయిపోయిన లీడర్లు, క్యాడర్.. ఇప్పుడిప్పుడే కోలుకుని బయటకు వస్తున్న తరుణంలో.. నేతల రాజీనామాలు పెద్దదెబ్బగా మారాయట. గత ఎన్నికల ఫలితాలు డిజాస్టర్‌గా మారినా.. రాజ్యసభలో తమకున్న బలంతోనే నెట్టుకురావచ్చని భావించిన జగన్‌కు.. విజయసాయిరెడ్డి రూపంలో మరో షాక్ తగిలిందని రాజకీయ నిపుణులు చర్చించుకుంటున్నారు. పార్టీకి పెద్దగా ఉన్న వారే ఒక్కొక్కరుగా బయటకు వచ్చేస్తుండటం.. శ్రేణుల్లో అలజడి రేపుతోందట. కోలుకోలేని దెబ్బతిన్న వైసీపీకి.. తిరిగి కంబ్యాక్ తెచ్చేందుకు జగన్ నానా తంటాలు పడుతున్నారని టాక్ నడుస్తోంది.ఎంతమంది నేతలు పార్టీని వీడినా జగన్ మాత్రం ధైర్యంగా ఉన్నారు. పార్టీని రీసెట్ చేసే కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఇప్పుడిప్పుడే పార్టీ కార్యకర్తలు కూడా బయటకు రావటం.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేయటంతో.. కాస్తో కూస్తే బెటర్ పొజిషన్ ఉందట. దీంతో మాజీమంత్రులతో పాటు చాలామంది నేతల ప్రెస్‌మీట్‌లతో కాస్త నయం అనుకున్న సమయంలో.. విజయసాయిరెడ్డి రాజీనామా ప్రకటన ఆ పార్టీని ఇరకాటంలో పడేసిందట. తాను మాత్రం జగన్‌కు అన్నీ చెప్పి బయటకు వచ్చానని సాయిరెడ్డి చెబుతున్నా.. పార్టీ అధినేత లేని సమయంలో.. నెంబర్ టూగా చెలామణీ అయిన నేత.. తప్పుకోవటంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.రాజ్యసభలో వైసీపీకి.. 11 మంది సభ్యుల బలం ఉంది. కేంద్రంలో బీజేపీకి అవసరమైన సమయాల్లో ఆ పార్టీ మద్దతు ఇస్తూ వస్తోంది. కొద్ది రోజుల క్రితం వైసీపీ నుంచి ఆరేడుగురు మంది రాజ్యసభ సభ్యులు రాజీనామాలు చేయబోతున్నారనే ప్రచారం జరిగింది. ఆ ప్రచారానికి బలం చేకూరుస్తూ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలు చేసి.. తమ గూడు తాము వెతుకున్నారు. తాజాగా వైసీపీ కీలకనేత, ఎంపీ విజయసాయిరెడ్డి రాజీనామా ప్రకటన ఆ పార్టీలో కలకలం రేపింది. రాజ్యసభ సభ్యుడిగా, వైసీపీ కీలక నేతగా, విశాఖ రాజకీయాల్లో చక్రం తిప్పిన నాయకుడిగా.. సాయిరెడ్డి పేరు తెచ్చుకున్నారు.అందులో మంచి కంటే, చెడు ఎక్కువ ఉందనేది బహిరంగ రహస్యమేననే టాక్ ఉంది. సోషల్ మీడియా వేదికగా.. ప్రత్యర్థులపై రాజకీయ విమర్శలు చేయడంలోనూ? ఆ క్రమంలో చీవాట్లు తినడంలోనూ విజయసాయిరెడ్డికి సాటి ఇంకెవరూ లేరని పొలిటికల్ వర్గాల్లో చర్చ సాగుతోంది. సడెన్‌గా ఏమైందో కానీ.. వైసీపీని వీడారు విజయసాయిరెడ్డి. గత ఎన్నికల్లో నెల్లూరు నుంచి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయారాయన. తర్వాత కూడా పార్టీలో యాక్టివ్‌గానే ఉన్నా.. సీపీని వీడతారంటూ ప్రచారం జరిగింది. దానిని ఎవరూ నమ్మకపోయినా.. వన్ ఫైన్ డే ఆయన తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.పార్టీ అధినేత జగన్.. లండన్ పర్యటనలో ఉన్న సమయంలో విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన బాటలోనే మరో ఎంపీ వైసీపీకి రాజీనామా చేయబోతున్నారంటూ ప్రచారం సాగుతోందట. రాజ్యసభ సభ్యుడు అయోధ్యరామిరెడ్డి కూడా వైసీపీకి గుడ్ బై చెప్పబోతున్నారనే ప్రచారం జరిగినా.. ఆయన అలాంటిదేమీ లేదని క్లారిటీ ఇచ్చారు. కానీ జయసాయిరెడ్డి, ఆయోధ్య రామిరెడ్డి సన్నిహితులు కావడంతో ఆయన కూడా రాజీనామా చేసే అవకాశాలు లేకపోలేదని రాజకీయవర్గాల్లో టాక్ నడుస్తోంది. గత ఎన్నికల ముందు వరకు వైసీపీలో కీలకంగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆళ్ల నాని వంటి నేతలు కూడా దూరమయ్యారు. ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు సైలెంట్ అయ్యారు. కొడాలి నాని.. ఇంకా అజ్ఞాతం వీడలేదు. దీంతో.. పార్టీలో అసలేం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొందట.గతంలో పార్టీ నుంచి అన్నీ ప్రయోజనాలు పొంది. కష్టకాలంలో ఉండాల్సిన నేతలు ఒక్కొక్కరుగా దూరం కావడంపై క్యాడర్ మాత్రం మండిపడుతోందట. కార్యకర్తలకు అండగా ఉంటూ భరోసా ఇవ్వాల్సిన నేతలు వ్యక్తిగత కారణాలతో పార్టీకి దూరం కావటం సరైన నిర్ణయం కాదనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయట. మరోవైపు పార్టీని వీడుతున్న నేతలపై జగన్ గతంలోనే స్పందించారు. పోయేవారిని పోనీయండి.. ఉండేవారు ఉంటారు.. వారితోనే రాజకీయం చేస్తానంటూ క్యాడర్‌కు భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం అంటూ ధైర్యం చెప్పారు.వారి వారి.. వ్యక్తిగత కారణాలతో వెళ్లిపోయే వారిని బుజ్జగించలేమన్నది జగన్ అభిప్రాయంగా తెలుస్తోంది. బాలినేని శ్రీనివాసరెడ్డి రాజీనామా సమయంలోనూ ఇదే తరహాలో లైట్ తీసుకున్న జగన్.. ఇప్పుడు విజయసాయిరెడ్డి వ్యవహారాన్ని కూడా అలాగే లైట్ తీసుకుంటారా అనేది చర్చనీయాంశంలా మారింది.రాజీనామా ప్రకటనలో జగన్‌ను.. ఒక్క మాట కూడా అనని విజయసాయిరెడ్డి.. తాను రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ప్రకటన చేశారు. గతంలో ఉన్న కేసులకు తోడు కాకినాడ పోర్టు వంటి కొత్త కేసులు జత కావటం రాజకీయంగా నిర్వేదానికి గురై..ఇలాంటి నిర్ణయానికి వచ్చి ఉంటారని చాలామంది భావిస్తున్నారట. అయితే ఇప్పటికే ఈ అంశంపై జగన్‌కు కచ్చితంగా సమాచారం ఇచ్చే.. తన నిర్ణయాన్ని ప్రకటించి ఉంటారని తెలుస్తోంది. మరి అంశంపై జగన్ రియాక్షన్ ఎలా ఉండబోతోంది. పార్టీలో.. ఈ షాకింగ్.. షేకింగ్‌లను ఆయన ఎలా సెట్ చేస్తారనే ప్రశ్నార్థకంగా మారింది. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన జగన్.. విజయసాయిరెడ్డి రాజీనామాపై ఎలా స్పందిస్తారోననే ఉత్కంఠ నెలకొంది. మిగిలిన నేతలను కాపాడుకునేందుకు జగన్ ముందున్న వ్యూహాలేంటి అనేది పొలిటికల్ వర్గాల్లో సస్పెన్స్‌గా మారింది.

# భయపెడుతున్నకోళ్ల వైరస్



ఏలూరు, ఫిబ్రవరి 3, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కోటి కోళ్లు మృత్యువాత పడ్డాయి. నిత్యం వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయని పౌల్ట్రీ రైతులు లబోదిబోమంటున్నారు. గతేడాది డిసెంబర్ లో మొదలైన వైరస్ వ్యాప్తి...జనవరి 13 తర్వాత తీవ్రమైందని రైతులు అంటున్నారు. ఆరోగ్యంగా కనిపించిన గంటల వ్యవధిలోనే కోళు మృతి చెందుతున్నాయని వాపోతున్నారు. కోళ్లలో ఊ15ఔ వైరస్ లక్షణాలు ఉన్నట్లు వెటర్నరీ వైద్యులు చెబుతున్నారు. ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తుండడంతో...పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రమాదకర వైరస్ సోకడంతో ఉమ్మడి జిల్లాలో ఇదివరకే 1 కోటి 20 లక్షలకిపైగా కోళ్లు చనిపోయాయని వైఎస్సార్ సీపీ ఆరోపించింది. అవి తాము చెప్పిన మాట కాదని, కోళ్ల మరణాలపై అధికారులు చెప్పిన వివరాలేనని వైసీపీ అంటోంది. కొళ్ల ఫారాలు వద్ద చనిపోయిన కోళ్లు గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి. మరోవైపు కోడిగుడ్ల ఎగుమతి భారీగా పడిపోయిందని వైసీపీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. హైపాతోజనిక్ అవేయిన్ ఇన్ఫ్లుఎంజా స్ట్రెయిన్ వైరస్ సోకినట్లు పశు సంవర్ధక శాఖ అనుమానం వ్యక్తం చేస్తోంది. కూటమి ప్రభుత్వం కోళ్ల వ్యాధులపై కనీసం అవగాహన కల్పించడం లేదని, ఆత్మహత్యలే శరణ్యమని పౌల్ట్రీ రైతులు అంటున్నారంటూ వైసీపీ నేతలు మండిపడుతున్నారు.కాగా, డిసెంబర్ నెలలో ఊ5ఔ1 వైరస్ కేసులు మొదలయ్యాయని, జనవరిలో వాటి తీవ్రత మరింత పెరిగిందని పౌల్ట్రీ రైతులు చెబుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో 2012, 2020లోనూ వైరస్ రావడంతో కోళ్లు భారీగా చనిపోగా, పౌల్ట్రీ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆ సమయంలో చికెన్ తినాలంటే కూడా ప్రజలు వణికిపోయేవారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 50 శాతం రైతులు నష్టపోయారని తెలుస్తోంది. దాదాపుగా 40 లక్షల కోళ్లు చనిపోయి ఉంటాయని అంచనా. మేత తిని, గుడ్డు పెట్టిన కొద్ది గంటల్లోనే కోళ్లు మృత్యువాత పడుతున్నాయని రైతులు అంటున్నారు. కోళ్లకు వ్యాక్సిన్ వేస్తున్నా... ఉపయోగం ఉండడంలేదని చెబుతున్నారు. దీంతో బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు పెరిగి రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని పౌల్ట్రీ రైతులు వాపోతున్నారు.2012, 2020లో ఇదే తరహాలో వైరస్ వ్యాపించి లక్షల్లో కోళ్లు చనిపోయాయి. అయితే ప్రస్తుతం గతంలో కంటే వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉందని రైతులు చెబుతున్నారు. ఇంత భారీ సంఖ్యలో కోళ్లు చనిపోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైరస్ వ్యాప్తికి కారణాలు తెలియకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పరీక్షల నిమిత్తం కోళ్ల బ్లడ్ శాంపిల్స్ భోపాల్ కు పంపుతున్నామని రైతులు చెప్పారు. ఈ వైరస్ వ్యాప్తిని విపత్తుగా ప్రకటించి, తమను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలో లక్షలాది కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. వైరస్ సోకడంతో జిల్లాలో ఇప్పటికే 1 కోటి 20 లక్షలకిపైగా కోళ్లు చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు.కోళ్ల ఫారాలు వద్ద గుట్టలు గుట్టలుగా చనిపోయిన కోళ్లు ఉన్నాయి. దీంతో కోడిగుడ్ల ఎగుమతి భారీగా పడిపోయింది. హైపాతోజనిక్ అవేయిన్ ఇన్ఫ్లుఎంజా స్ట్రెయిన్ వైరస్ సోకినట్లు పశు సంవర్ధక శాఖ అనుమానాలు వ్యక్తం చేస్తుంది. కోళ్ల వ్యాధులపై కూటమి ప్రభుత్వం కనీసం అవగాహన కల్పించడంలేదు. నష్టాలతో ఆత్మహత్యలే శరణ్యం అని పౌల్ట్రీ రైతులు అంటున్నారు" -వైసీపీ

ఖమ్మం జిల్లాలో

తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో అంతుచిక్కని వైరస్ సోకి వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడ్డాయి.

పెనుబల్లి మండలంలో ఉప్పయ్య అనే వ్యక్తికి చెందిన కోళ్ల ఫారంలో మూడు వేల బ్రాయిలర్ కోళ్లు, కొత్త కారాయగూడెం గ్రామంలోని నాగేశ్వరరావుకు చెందిన కోళ్ల ఫారంలో మూడు వేల బ్రాయిలర్ కోళ్లు మృత్యువాత పడ్డాయి. వరుసగా కోళ్లు చనిపోతుండడంతో వెటర్నరీ అధికారులు అప్రమత్తమై... కోళ్ల మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు హైదరాబాద్ వెటర్నరీ పరిశోధన టీమ్ కు సమాచారం ఇచ్చారు. దీంతో రీసెర్చ్ టీమ్ కోళ్ల ఫారాలను పరిశీలించి శాంపిల్స్ సేకరించింది.కరోనా సమయంలో చికెన్ తింటే అనారోగ్యం బారిన పడతామని కొన్ని రోజులు వీటికి దూరంగా ఉన్నారు. అప్పటి ప్రభుత్వం అవగాహనా కల్పించడంతో చికెన్, కోడిగుడ్ల విక్రయాలు ఊపందుకున్నాయి

# విజయ'సాయి' రెడ్డిగా మారిపోయారా...

# నిన్న షర్మిళ, ఇవాళ నందమూరి ఫ్యామలితో భేటీలు

విజయవాడ, ఫిబ్రవరి 3, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలను మాజీ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు రోజుల క్రితం హైదరాబాద్ లో వీరి భేటి జరిగినట్లు ప్రచారం జరుగుతుంది. వైఎస్ షర్మిల ఇంటికి వెళ్లిన విజయసాయిరెడ్డి అక్కడే భోజనం చేసి అనేక విషయాలపై చర్చించినట్లు చెబుతున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ లండన్ నుంచి బెంగళూరుకు వచ్చే ముందే ఈ పర్యటన జరిగినట్లు తెలిసింది. ఇందుకు రాజకీయ కారణాలు ఏమై ఉంటాయన్న దానిపై జోరుగా చర్చ జరుగుతుంది. విజయసాయిరెడ్డి, వైఎస్ షర్మిల ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న రోజులను కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. వీరి భేటీ ఏ వైపునకు దారితీస్తుందన్న చర్చ జరుగుతుంది. వైసీపీ రాజ్యసభ సభ్యత్వంతో పాటు వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి తాను వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. ఈ మేరకు ఆయన కర్ణాటకలో తాను వ్యవసాయం చేసుకుంటున్నట్లు సోషల్ మీడియాలోనూ ఫొటోలు పోస్టు చేశారు.

తాను ఇక రాజకీయాలను పట్టించుకోనని తెలిపారు. అలాగని వైఎస్ జగన్ ను విమర్శించలేదు. తన వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అదే సందర్భంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ తో కూడా తనకు విభేదాలు లేవంటూ ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో జగన్ ను తీవ్రంగా విమర్శిస్తున్న వైఎస్ షర్మిలను కలవడంతో ఏం జరిగి ఉంటుందన్న దానిపై వైసీపీ నేతలు ఆరా తీస్తున్నారు.జగన్ ఆస్తుల విషయంలోనూ విజయసాయిరెడ్డి వైఎస్ జగన్ పక్షాన నిలిచారు. షర్మిలకు వ్యతిరేకంగా వ్యాఖ్యానించారు. విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన తర్వాత కూడా షర్మిల ఆయనపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే జగన్, షర్మిల మధ్య రాజీ కుదర్చడానికి ఆయన భేటీ అయ్యారా? లేక షర్మిలకు తాను చేసిన వ్యాఖ్యల వెనక ఉన్న వాస్తవాలను వివరించడానికి కలిశారా? అన్నది తెలియాల్సి ఉంది. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఇప్పటికే వైసీపీ క్యాడర్ లో కొంత నిరాశగా ఉంది. ఈ సమయంలో షర్మిలతో భేటీ కావడంతో జగన్ కుటుంబంలో ఏదో జరుగుతుందన్న భావన కలుగుతుంది. అయితే వైసీపీ నేతలు మాత్రం ఈ భేటీని అంత తేలిగ్గా కొట్టిపారేయడం లేదు. షర్మిల కూడా విజయసాయిరెడ్డి విషయంలో సానుకూలతను ప్రదర్శించడంపై ఏపీలో హాట్ టాపిక్ గా మారింది.

మరో వైపు తెలుగు రాష్ట్ర రాజకీయాలలో విజయసాయి రెడ్డి తాజా అడుగులు సంచలనం అవుతున్నాయి. వైసీపీ నుంచి రాజ్యసభకు వెళ్ళిన ఆయన తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. త్వరలో వైసిపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నారు. ప్రస్తుతం వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి లండన్‌లో ఉన్నారు. ఆయన రాక కోసం విజయసాయి రెడ్డి వెయిట్ చేస్తున్నారు. వచ్చిన తర్వాత రాజీనామా సమర్పించనున్నారు. రాజకీయాలకు ఆయన గుడ్ బై చెప్పారు. కుటుంబంతో కలిసి టైమ్ స్పెండ్ చేస్తున్నారు. అయితే నందమూరి కుటుంబంతో ఆయన కనిపించడం కొంత మందికి మింగుడు పడడం లేదు. వైసిపికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన తర్వాత భారతీయ జనతా పార్టీలో చేరే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు తమ తమ అంచనాలు చెప్పారు. తెలుగుదేశం పార్టీకి దగ్గర అయ్యే అవకాశాలను కూడా కొట్టి పారేయలేమని ఇంకొందరు జోస్యం చెప్పారు. ప్రస్తుతానికి అయితే ఆయన రాజకీయ నాయకులు ఎవరితోనూ కనిపించడం లేదు. కానీ... నందమూరి కుటుంబానికి దగ్గరగా ఉన్నారు.నందమూరి కుటుంబ సభ్యుడు దివంగత కథానాయకుడు, తారక రత్న భార్య అలేఖ్య తెలుసు కదా! విజయసాయి రెడ్డితో పాటు దిగిన ఫోటోను ఆవిడ సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'వీకెండ్ విత్ వివిఎస్ఆర్' అని పేర్కొన్నారు. అది అసలు సంగతి. ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. విజయసాయి రెడ్డి మళ్లీ రాజకీయాల్లోకి వచ్చినా రాకున్నా... ఆయన కుమార్తె మాత్రం బీజేపీలో చేసే అవకాశం ఉందట.నందమూరి కుటుంబానికి కోడలు కాకముందు నుంచి విజయసాయి రెడ్డితో అలేఖ్యకు బంధుత్వం ఉంది. ఆమెకు ఆయన బాబాయ్ వరుస అవుతారు. తారకరత్న, అలేఖ్య వివాహానికి అప్పట్లో ఇరువురి కుటుంబ సభ్యులు అంగీకరించకపోతే... విజయసాయి రెడ్డి తమకు మద్దతు ఇచ్చారని అలేఖ్య గతంలో తెలిపారు.

# కేశినేని నాని ఎక్కడ...



విజయవాడ ఫిబ్రవరి 3, విజయవాడ మాజీ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని ఎన్నికల తర్వాత పూర్తిగా కనుమరుగయిపోయారు. రాజకీయంగా ఆయన తీసుకున్న నిర్ణయం ఆయన గెలుపుకు ఫుల్ స్టాప్ పెట్టేసింది. గెలిచే పార్టీ నుంచి ఓటమిని తెచ్చిపెట్టే పార్టీ వైపు ఆయన మొగ్గుచూపారు. కనీసం ట్రాక్ రికార్డు చూసైనా కేశినేని నాని తన నిర్ణయాన్ని తీసుకోలేదని ఆయన సన్నిహితులు అంటున్నారు. వాపును చూసి తన బలం అనుకుని ఆయన నిలువునా మునిగిపోయారని భావించారు. వ్యాపారంలనూ, రాజకీయాల్లోనూ కేశినేని నాని ఇబ్బందులు పడటానికి ఆయన ఇగో కారణమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. పట్టువిడుపులకు పోకపోవడం వల్లనే హ్యాట్రిక్ సాధించి రికార్డుల కెక్కాల్సిన కేశినేని నాని అజ్ఞాతంలోకి వెళ్లారంటున్నారు. కేశినేని నానికి తొలి నుంచి కొంత దూకుడు ఎక్కువ. నిర్ణయాలు తీసుకోవడంలో వెనకా ముందూ ఆలోచించరు. అసలు విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో మూడు సార్లు వరసగా గెలిచిన వారు లేనే లేరు. అదొక సెంటిమెంట్ కావచ్చు. లేక బెజవాడ వాసులు హ్యాట్రిక్ విజయానికి మొగ్గుచూపకపోవచ్చు. విజయవాడ లోక్ సభ నియోజకవర్గంలో ఇప్పటి వరకూ రెండుసార్లు వడ్డే శోభనాద్రీశ్వరరావు, లగడపాటి రాజగోపాల్, చెన్నుపాటి విద్య మాత్రమే గెలిచారు. ఒకే ఒక్కరు మూడు సార్లు విజయం సాధించారు. కానూరి లక్ష్మణరావు 1962, 1967, 1971 లో గెలిచారు. ఆ తర్వాత అంటే 1971 తర్వాత అంటే ఐదు దశాబ్దాల నుంచి మూడు సార్లు వరసగా గెలిచిన వారు లేనే లేరు.కానీ కేశినేని నాని మాత్రం మూడోసారి తాను గెలుస్తామని భావించారు. టీడీపీని తక్కువగా అంచనా వేశారు. ఢిల్లీలో తనకంటూ ఒక ప్రత్యేకత ఉందని ఆయన భావించారు. చంద్రబాబు ఢిల్లీ వచ్చినప్పుడు కూడా కనీసం బొకే ఇచ్చేందుకు కూడా ఆయన నిరాకరించి పార్టీ అగ్రనాయకత్వం ఆగ్రహానికి గురయ్యారు. మరొకవైపు లోకేష్ నాయకత్వాన్ని కూడా కేశినేని నాని ప్రశ్నించే పరిస్థితికి వచ్చింది. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో టీడీపీ నేతలతోనూ సఖ్యతగా మెలగలేదు. దేవినేని ఉమ, బోండా ఉమ, బుద్దా వెంకన్న వంటి వారితో కయ్యానికి దిగారు. ఇలా అనేక రకాలుగా కేశినేని నాని తీసుకున్న నిర్ణయాలకు ఆయన సోదరుడు కేశినేని శివనాథ్ తోనే టీడీపీ చెక్ పెట్టగలిగింది. 2024 ఎన్నికలకు ముందు అనూహ్యంగా వైసీపీలో చేరి పోటీ చేసి ఓటమి పాలయిన కేశినేని నాని తన ఓటమిని జీర్ణించుకోలేకపోయారు. వ్యాపారాన్ని క్లోజ్ చేసినట్లుగానే ఆయన రాజకీయాల నుంచి కూడా నిష్క్రమించినట్లు ప్రకటించారు. కానీ ఎన్నికల నాటికి మళ్లీ కేశినేనినాని బయటకు వస్తారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతానికి కేశినేని నాని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. సన్నిహితులకు, ఆయను నమ్మి పదేళ్ల పాటు వెంట తిరిగిన వారికి కూడా అందుబాటులో లేరని చెబుతున్నారు. తిరిగి టీడీపీలోకి వస్తారా? లేక వైసీపీలో యాక్టివ్ అవుతారా? అన్నది చెప్పలేని పరిస్థితి. మొత్తం మీద బెజవాడ పార్లమెంటు ట్రాక్ రికార్డు తెలిసీ కేశినేని నాని చేసుకున్న స్వయంకృతం ఆయనను అజ్ఞాతంలోకి పంపేలా చేసిందన్న కామెంట్స్ వినడుతున్నాయి.

# అప్పుడు మాడ్చేస్తోంది...

విజయవాడ, ఫిబ్రవరి 3,చాలా సంవత్సరాల క్రితం వేసవి కాలం అంటే ఏప్రిల్, మే నెలలని చెప్పుకునే వారు. కానీ ఇప్పుడు మాత్రం ఫిబ్రవరి మొదటి వారంలోనే వేసవి మొదలైపోతుంది. ఏటా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు పెరుగుదల నమోదవుతుంది. గత శతాబ్ద కాలంలో 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డైన సంగతి తెలిసిందే. 2025 కూడా అదే మాదిరిగా ఉంటుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2023 లో ఆరు నెలలు, 2024 లో ఏడాది పొడవునా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.1901 నుంచి సేకరిస్తున్న సమాచారం ప్రకారం.. 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించింది. ఉష్ణోగ్రత సగటున 0. 65 డిగ్రీలు పెరిగింది.గతేడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సాధారణం కంటే 0.37 డిగ్రీలు పెరిగింది. ఈ ఏడాది జనవరిలో ఉష్ణోగ్రత సగటున 0.94 డిగ్రీలు పెరిగింది.1958 లో 1.17,1990 లో 0.97 డిగ్రీలు పెరిగాయి. ఆ తర్వాత ఇదే హైయ్యేస్ట్ గా తెలుస్తుంది.వాతావరణ మార్పుల ప్రభావం లానినా పరిస్థితుల పై పడుతోంది. లానినా పరిస్థితులు బలహీనపడడంతో శీతాకాలంలోనూ చలి తీవ్రత అసాధారణంగా లేదు. వచ్చే వారం నుంచి తూర్పు, మధ్య భారతంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే సూచనలున్నాయి. ఉత్తర, మధ్య ,తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాల్లో అయిదు డిగ్రీల వరకు పెరుగుతాయని నిపుణులు భావిస్తున్నారు.దక్షిణ ,వాయువ్య భారతంలోని కొన్ని మినహా అన్ని ప్రాంతాల్లోనూ వేడి వాతావరణం నెలకొంటుందని చెబుతున్నారు. కేరళలో జనవరిలోనే ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదయ్యాయి.రాష్ట్రంలో రాబోయే రోజుల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.రెండు రోజులుగా ఉక్కపోత ప్రారంభమైంది. కర్నూలు జిల్లా ఆదోని లో శుక్రవారం గరిష్ఠంగా 35.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పల్నాడు, అన్నమయ్య, వైఎస్సాఆర్ , ప్రకాశం, నంద్యాల, అనకాపల్లి , శ్రీసత్యసాయి ,కర్నూలు,అనంతపురం,తిరుపతి, ఎన్టీఆర్ , ఏలూరు తదితర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగాయి.తెలుగు రాష్ట్రాల్లో కోస్తాంధ్రతో పోలీస్తే రాయలసీమ, తెలంగాణలో ఉక్కపోత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# నేడు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం




క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీయేట ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ రోజును యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ చే స్థాపించబడింది, 2008లో వ్రాసిన వరల్డ్ క్యాన్సర్ డిక్లరేషన్ లక్ష్యాలకు మద్దతుగా ఉంది. 2020 నాటికి క్యాన్సర్ వల్ల అనారోగ్యం, మరణం గణనీయంగా తగ్గించటమే దిని లక్ష్యం. ప్రపంచ క్యాన్సర్ డే లక్ష్యం ప్రజల్లో అవగాహన పెంచడం తద్వారా క్యాన్సర్ కళంకం తగ్గించడం. క్యాన్సర్తో బాధపడుతున్నవారికి మద్దతు ఇవ్వడానికి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంలో అనేక కార్యక్రమాలు అమలులో ఉన్నాయి. ఈ ఉద్యమాలలో ఒకటి నో హెయిర్ సెల్ఫీ అనే గ్లోబల్ కదలిక, భౌతికంగా లేదా వాస్తవంగా క్యాన్సర్ చికిత్సకు గురయ్యే వారికి ధైర్య చిహ్నంగా ఉండటానికి వారి తలలకు గుండు గియించుకుంటారు. పాల్గొనే వారి చిత్రాలను సోషల్ మీడియాలో భాగస్వామ్యం చేస్తారు. స్థానికంగా కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## నాక్ అక్రిడేటెడ్ కోసం తప్పు దారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3,గుంటూరులో సిబిఐ అధికారులు మెరుపు దాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాక్ రేటింగ్ ఇచ్చే విషయంలో లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయి అన్న ఆరోపణలపై ఈ తనిఖీలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగినట్లు తెలుస్తోంది. సాధారణంగా విద్యాసంస్థలకు నాక్ గుర్తింపు ఇస్తారు. కొన్ని ప్రైవేటు కాలేజీలకు నాక్ మెరుగైన రేటింగ్స్ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కేఎల్ యూనివర్సిటీలో సిబిఐ అధికారుల బృందం విస్తృత తనిఖీలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలడంతో వైస్ ఛాన్సలర్ జీవి సారధి వర్మను అరెస్టు చేశారు. అయితే ముడుపులు తీసుకున్న వారిలో నాక్ టీం సభ్యులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.అయితే ఒక్క గుంటూరు కాదు.. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో సీబీఐ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఇందుకోసం 15 బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గుంటూరు వడ్డేశ్వరంలో ఉంది కేఎల్ యూనివర్సిటీ.ం++నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ భారీగా నగదు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు అందడం.. విచారణలో సాక్షాలు దొరకడంతో రెడ్ హ్యాండెడ్ గా వైస్ ఛాన్స్ లర్ ను అరెస్ట్ చేశారు.నాక్ రేటింగ్ గుట్టు రట్టు చేశారు. అయితే వీసీ తో పాటు మరో పదిమందిని సైతం అరెస్టు చేయడం విశేషం. యూనివర్సిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలని భారీగా ముడుపులు చెల్లించినట్లు సాక్షాలతో సహా తేలింది. ఏకంగా నాక్ టీంకు లంచం ఇచ్చినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు.గుంటూరు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, సంబల్పూర్, భోపాల్, బిలాస్పూర్ వంటి 20చోట్ల ఏకకాలంలో 15 సీబీఐ బృందాలు దాడులు చేసినట్లు తెలుస్తోంది. అక్రిడేటింగ్ వెయిటింగ్ కోసం ఇచ్చిన నగదు, బంగారం, లాప్టాప్ లు, సెల్ఫోన్లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 37 లక్షల రూపాయల నగదు, విలువైన సెల్ఫోన్లు వంటివి పట్టుబడ్డాయి.నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ నకు సంబంధించి దేశవ్యాప్తంగా భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో సిబిఐ స్పందించింది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల కదలికలపై నిఘా పెట్టింది. అటు అక్రిడేటింగ్ ఇచ్చే నాక్ టీం పై సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో.. భారీగా ముడుపులు అందించేందుకు విద్యాసంస్థలు సిద్ధపడినట్లు తేలింది. మొత్తానికైతే గుంటూరులో సిబిఐ దాడులు సంచలనం కలిగించాయి.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దుం మొహియుద్దీన్

## –నేడు అయన జయంతి



తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దుం మొహియుద్దీన్... ఆయన 1908 ఫిబ్రవరి 4న మెదక్, హైదరాబాద్ స్టేట్ లో ఆయన జన్మించారు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934–37) హాస్టల్‌లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్‌ని అభినందించి, తన శాంతినికేతన్‌కు వచ్చి చదువుకోవాల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు. 1930–40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహుదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు. "రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు.మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్‌ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం.హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956–1969), భారత కార్మిక వర్గ విప్లవ చరివూతలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ.నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు.1952–55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953–54) పనిచేశాడు.1969, ఆగష్టు 25 తేదీన గుండెపోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్‌నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు.

# రాయలసీమ జిల్లాలే లక్ష్యంగా టీడీపీ పండుగ

కర్నూలు, ఫిబ్రవరి 3, మొన్నటి ఎన్నికల్లో గెలిచాం. అధికారంలో ఉన్నా..ఇక అంతా లైట్ అంటే కుదరదు. వచ్చే ఎన్నికల కోసమే కాదు..ఫ్యూచర్ ప్లానింగ్ కూడా పకడ్బందీగా ఉండాలంటున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. రాయలసీమలో వైసీపీని తిరిగి పుంజుకోవ్వకుండా వ్యూహాలు రచిస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వ పరంగా రాయలసీమ నాలుగు జిల్లాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది వైసీపీ.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెగ్యులర్ పర్యటనలు..సీఎం చంద్రబాబు అభివృద్ధి పేరుతో రాయలసీమ వాసులకు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే మహానాడుకు రాయలసీమనే వేదికగా ఎంచుకుంది టీడీపీ. పైగా జగన్ ఇలాఖ కడపలో పసుపు పార్టీ సంబురం హోరెత్తబోతోంది.మహానాడు టీడీపీకి ఒక పండుగ. పార్టీలో ఉన్న క్యాడర్ మొత్తం ఎంతో ఉత్సాహంగా పాల్గొంటుంది. 2023లో రాజమండ్రిలో టీడీపీ మహానాడు జరిగింది. ఆనాడు రాజమండ్రిలో నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా పార్టీ కార్యక్రమాలు సాగాయి. సూపర్ సిక్స్ పథకాల గురించి ఆనాడే ప్రస్తావించారు. దాంతో గోదావరి జిల్లాలలో రాజకీయం గేర్ మార్చింది మహానాడు.అలా వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కకుండా చేసి కూటమి కట్టి మరీ టీడీపీ గోదావరి తీరంలో రాజకీయాన్ని తమ వైపు తిప్పుకుంది. ఇక 2024లో మహానాడు నిర్వహించలేదు. అప్పటికి ఏపీలో ఎన్నికలు పూర్తి అయిపోయాయి. ఫలితాల కోసం వేచి చూసే పరిస్థితి ఉంది. దాంతో ఈ సారి ఘనంగా నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు.ఇప్పుడు టీడీపీ బంపర్ విక్టరీ కొట్టి పూర్తి ఉత్సాహంలో ఉంది. పైగా వైసీపీ దారుణమైన ఓటమిని మూటగట్టుకుని..నేతల వరుస రాజీనామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో కడపలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించింది టీడీపీ. మే 27, 28 తేదీల్లో జరిగే మహానాడుకు ఇప్పటి నుంచే సన్నాహాలు చేయాలని పార్టీ నుంచి ఆదేశాలు వెళ్ళాయి. కడప గడపలో వైసీపీని కోలుకోకుండా చేయడం జగన్ సొంత ఇలాకాలో బస్తీమే సవాల్ విసరడం ద్వారా సీమలో రాజకీయాన్ని ఏకపక్షం చేయాలని టీడీపీ వ్యూహ రచన చేస్తోంది.52 అసెంబ్లీ సీట్లు ఉన్న రాయలసీమలో వైసీపీకి అరడజన్ సీట్లు కంటే కూడా తక్కువ వచ్చాయి. దాంతో రాయలసీమలో వైసీపీ గాలి పూర్తిగా తగ్గిపోయిందని టీడీపీ భావిస్తోంది. దాంతో తమకు ప్రజలు ఇచ్చిన మద్దతుతో అడ్డాగా మార్చుకోవాలని.. రాయల సీమలో పూర్తి స్థాయిలో పైచేయి సాధించాలని చూస్తోంది.జగన్ సొంత జిల్లా ఆ పార్టీకి కంచుకోట అయిన కడపలో పది అసెంబ్లీ సీట్లు ఉంటే కేవలం మూడు మాత్రమే వైసీపీకి గత ఎన్నికల్లో దక్కాయి. ప్రభుత్వం కూడా రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. ఇప్పుడు రాజకీయంగా కూడా సీమలో సైకిల్‌ను నిరంతరంగా పరుగులు పెట్టించాలని టీడీపీ చూస్తోంది. అందుకే రాయలసీమకు గుండెకాయ లాంటి కడపను ఈసారి మహానాడుకు ఎంచుకున్నామంటున్నారు తెలుగు తమ్ముళ్లు.రాయలసీమ నాలుగు జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా మ్యాజిక్ ఫిగర్ 88 సీట్లు. అందులో సగానికంటే ఎక్కువ సీట్లు రాయలసీమ రీజియన్‌లోనే ఉన్నాయి. అందుకే వైసీపీని రాయలసీమలోనే కోలుకోలేని దెబ్బకొట్టాలని భావిస్తోందట టీడీపీ. అందుకోసం చంద్రబాబు చాణక్య వ్యూహాలనే అమలు చేస్తున్నారట.పక్కా వ్యూహంలో భాగంగానే తరచూ రాయలసీమ పర్యటనలు చేస్తున్నారట డిప్యూటీ సీఎం పవన్. ఈ మధ్యే కడప వెళ్ళి మరీ ఎంపీడీవో మీద జరిగిన దాడిని ఖండించి వచ్చారు. ఏకంగా రాయలసీమలోనే క్యాంప్ ఆఫీస్ పెదుతానంటూ ప్రకటించేశారు. రాయలసీమ మీ జాగీరు కాదు..గుండాగిరి చేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇచ్చారు పవన్. లేటెస్ట్‌గా కర్నూలు జిల్లాలో వెళ్లి రోజంతా అక్కడే ఉండి గ్రీన్ కో ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు.ఇదంతా ఎందుకు అంటే వైసీపీని రాజకీయంగా నిలువరించడానికేనన్న చర్చ జరుగుతోంది. రాయలసీమలో కూటమిలో ఉన్న బీజేపీ, జనసేన బలానికి..టీడీపీ బలం తోడైతే మరోసారి సీమలో ఎదురు ఉండదని భావిస్తున్నారట. అందుకే వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్‌గా ఉన్న రాయలసీమలోనే టీడీపీ మహానాడు నిర్వహించాలని డిసైడ్ అయ్యారట.ఇలా పార్టీ పండుగకు కడపను ఎంచుకోవడం వెనుక రాజకీయ వ్యూహం ఉందన్న చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో తమకు అనుకూలంగా ఫలితాలు కట్టబెట్టిన రాయలసీమ వాసులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ఫ్యూచర్‌లో కూడా ఆ ప్రాంత వాసులను తమకు అనుకూలంగా మల్చుకునే ప్లాన్‌లో భాగంగానే రాయలసీమలో మహానాడు నిర్వహించాలని డిసైడ్ అయ్యారట. జగన్ కంచుకోటలో..చంద్రబాబు రాజకీయ వ్యూహాలు ఎంత వరకు ఫలిస్తాయో చూడాలి మరి.

## దుమ్మురేపుతున్న అనసూయ హాట్ కామెంట్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 4, అనసూయ భరద్వాజ్ లేటెస్ట్ ఇంటర్వ్యూ అతిపెద్ద చర్చకు దారి తీసింది. శృంగారంతో పాటు పలు విషయాలపై ఆమె స్పందించిన తీరు మైండ్ బ్లాక్ చేసేలా ఉంది. ఆహారం వలె శృంగారం కూడా ఒక ప్రాథమిక అవసరం. ఒక కుర్రాడు తనకంటే వయసులో పెద్ద మహిళను కోరుకోవడంలో తప్పు లేదంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేసిందిఅనసూయ భరద్వాజ్.. యాటిట్యూడ్ కి బ్రాండ్ అంబాసిడర్. కుండబద్దలు కొట్టినట్లు ఆమె మాట తీరు ఉంటుంది. నీ కోసం నువ్వు బ్రతుకు.. సమాజం ఏమనుకుంటుందో.. డోంట్ కేర్ అనేది అనసూయ ఫిలాసఫీ. అనసూయపై సోషల్ మీడియాలో అత్యంత నెగిటివిటీ ఉంది. ఆమెను తరచుగా యాంటీ ఫ్యాన్స్ ట్రోల్ చేస్తుంటారు. అనసూయ తనదైన శైలిలో వారికి కౌంటర్స్ ఇస్తుంది. చెప్పాలంటే.. హేటర్స్, తాను ఏం చేయకూడదు అని కోరుకుంటారో.. అనసూయ అదే చేస్తుంది.అనసూయ తాజా ఇంటర్వ్యూ సంచలనంగా మారింది. కొన్ని క్రేజీ ప్రశ్నలకు అనసూయ మొహమాటం లేకుండా సమాధానం చెప్పింది. యూట్యూబర్ నిఖిల్ కమ్ యాంకర్ నిఖిల్ విజయేంద్రతో అనసూయ చిట్ చాట్ సెషన్ లో పాల్గొన్నారు. ఇంటర్వ్యూలో భాగంగా.. ఇటీవల జరిపిన ఓ సర్వే ప్రకారం 20–25 ఏళ్ల అబ్బాయిలు 35ఏళ్ల ఆంటీలను కోరుకుంటున్నారట. వారిపై క్రష్ పెంచుకుంటున్నారట? దీనిపై మీ అభిప్రాయం ఏమిటని అడగ్గా?అందులో తప్పేముందని అనసూయ అన్నారు. ఫుడ్, షెల్టర్, క్లాత్ ప్రాథమిక అవసరాలు. శృంగారం కూడా ప్రాథమిక అవసరమే అన్నారు. పరోక్షంగా ప్రతి ఒక్కరు తమ కోరికలను తీర్చుకోవాలని, ఈ విషయంలో వయసు అడ్డుకాదని చెప్పింది. ఇక తన డ్రెస్సింగ్ పై కామెంట్స్ చేసే వాళ్లకు మరోసారి గట్టిగా ఇచ్చి పడేసింది అనసూయ. నేను బికినీ వేసినా, బట్టలు విప్పి తిరిగినా అది నా ఇష్టం. మీరు మనుషులు కాదా? ఇద్దరు పిల్లల తల్లి బికినీ వేసిందని ఆలోచించే వాళ్ళను మీరు తప్పుబట్టాలి, అన్నారు.ఎవడో కోన్ కిస్కా గొట్టం గాడి కోసం మన ఇష్టాలు మార్చుకోవాలా.. అని నేరుగా చెప్పారు. అనసూయ హాట్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

# కోట్లు కురిపించిన రిజిస్ట్రేషన్లు...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 3,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. ఆస్తుల క్రయ, విక్రయ రిజిస్ట్రేషన్ల ద్వారా.. ఒకరోజే రూ.139 కోట్ల ఆదాయం వచ్చింది. గురువారం కూడా రూ.107 కోట్ల వరకు ఆదాయం వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఈ రెండు రోజుల్లోనే రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.246 కోట్లు ప్రభుత్వ ఖజానాలో జమ అయ్యాయి.భూముల కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వచ్చాయి. సవరించిన విలువలతో రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం పెరిగింది. దీంతో ఛార్జీల భారం పడకుండా.. జనవరి 30, 31వ తేదీల్లో ఎక్కువ మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఆస్తుల క్రయ, విక్రయదారులతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు రద్దీగా కనిపించాయి. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోనే ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరిగాయి.

జనవరి 31న ఎక్కువ ఆదాయం వచ్చిన టాప్ 10 జిల్లాల వివరాలు ఇలా ఉన్నాయి.

1.విశాఖపట్నం– రూ.16.94 కోట్లు
2.గుంటూరు– రూ.16.92 కోట్లు
3.ఎన్టీఆర్ జిల్లా– రూ.12.07 కోట్లు
4.తూర్పుగోదావరి– రూ.11.35 కోట్లు
5.తిరుపతి– రూ.8.94 కోట్లు
6.కృష్ణా జిల్లా– రూ.6.69 కోట్లు
7.కాకినాడ– 6.14 కోట్లు
8.పశ్చిమ గోదావరి– రూ.5.78 కోట్లు
9.నెల్లూరు– రూ.5.69 కోట్లు
10.అనంతపురం– రూ.5.19 కోట్లు

20 శాతం వరకు..

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై చర్చ జరుగుతుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ.. ఫిబ్రవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా సగటున 0 నుంచి 20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుదల ఉండనుంది. కొన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు 0 శాతం మాత్రమే ఉంటాయి.

విజయవాడ, విశాఖపట్నం తోపాటు కోనసీమ, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగాయి. మరికొన్ని చోట్ల ఛార్జీలను తగ్గించారు. అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇక్కడ పాత ఛార్జీలే ఉండనున్నాయి. రాష్ట్రంలో ఎక్కడ గ్రోత్ కారిడార్లు ఉన్నాయో అక్కడ రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగాయి.

# ప్రారంభమైన జ్యూడిషియల్ విచారణ

తిరుపతి, ఫిబ్రవరి 3, తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించిన ఘటనపై జ్యూడీషియల్ ఎంక్వైరీ ప్రారంభమైంది. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణ మూర్తి నేతృత్వంలోని కమిషన్ తొక్కిసలాట ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపనుంది. ఆరునెలల్లోగా నివేదిక సమర్పించాలని కమిషన్‌కు ప్రభుత్వం సూచించింది. టీటీడీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ల జారీ క్యూలైన్‌లో ఆరుగురు మరణించారు.జనవరి నెల 8వ తేదీన జరిగిన ఈ తొక్కిసలాట ఘటనను తీవ్రంగా పరిగణించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హుటాహుటిన తిరుపతి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఇద్దరు అధికారుల సస్పెన్షన్, ముగ్గురు అధికారుల బదిలీలు చేశారు. బాధిత కుటుంబాలకు టీటీడీ తరఫున నష్టపరిహారం సైతం చెల్లించారు. ఈ ఘటనపై మాజీ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించారు. తిరుపతిలోని పద్మావతి పార్క్ వద్ద జరిగిన తొక్కిసలాటలో వైకుంఠ ఏకాదశి దర్శనానికి టోకెన్ల కోసం ఎదురుచూస్తున్న ఆరుగురు భక్తులు మరణించడానికి దారి తీసిన పరిస్థితులేమిటో కమిషన్ విచారణ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.మరోవైపు విచారణ కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక ఛాంబర్ కేటాయించారు. తొక్కిసలాట ప్రాంతాలను కమిషన్ సభ్యులు పరిశీలించారు. బైరాగిపట్టెడ, పద్మావతి పార్క్ రామానాయుడు పబ్లిక్ స్కూల్ ప్రాంతాలను సందర్శించారు. విచారణ సందర్భంగా కమిషన్ సభ్యులు టీటీడీ అధికారులు, పోలీసులను ప్రశ్నించే అవకాశం ఉంది. టోకెన్ల పంపిణీకి సరైన ఏర్పాట్లు చేశారో లేదో గుర్తించడంతో పాటు ఏకాదశి ఏర్పాట్లలో ఏవైనా లోటుపాట్లు ఉన్నాయా..? ఎలాంటి లోపాలున్నాయి..? అందుకు కారణమైన వ్యక్తులను గుర్తించాలని.. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి? తిరుమల సందర్శించే భక్తులకు ఎలాంటి భద్రత కల్పించాలన్న దానిపై న్యాయ విచారణ కమిషన్ విచారించి ప్రభుత్వానికి నివేదిక అందించనుంది.అలాగే సంస్థాగతంగా ఎలాంటి మార్పులు చేయాలన్న అంశంతో పాటు టీటీడీ ఉద్యోగులను ఏ విధంగా ఇలాంటి కార్యక్రమాలకు సన్నద్ధం చేయాలన్న దానిపైనా కమిషన్ సిఫారసులు చేయనుంది. న్యాయ విచారణ కమిషన్‌కు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలను ప్రభుత్వం కట్టబెట్టింది.

# జర్నలిస్టులకు ఎప్పుడూ అండగానే ఉంటా....

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సమస్య పరిష్కారం చేస్తా
రాష్ట్రానికే ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళు రోల్ మోడల్
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటాం :
ఖమ్మం భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు , లీగల్ ఇష్యూస్ రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేదే తమ అభిమతమని రాష్ట్ర రెవిన్యూ,



సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం లో తనని కలిసిన జర్నలిస్టులతో మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా చర్చించారు

సీఎం రేవంత్ రెడ్డి, తాను ఇదే సంకల్పంతో ఉన్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇద్దామని అనుకున్నామని , అదే సమయంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందని , దీంతో ప్రక్రియ ఆగిపోయిందని తెలిపారు. జర్నలిస్టులలో పేద, బీద ,బలహీన వర్గాలకు చెందిన వారే ఉంటారని, మీరు చెల్లించే డబ్బులు తీసుకోవడం ప్రభుత్వానికి పెద్ద విషయమేమీ కాదని, అయితే ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చేసిన తర్వాతే తీసుకుంటామని స్పష్టం చేశారు. అది కూడా ఎంతో దూరంలో లేదని, ఇప్పటికే ప్రభుత్వం ఓ కసరత్తు చేస్తుందని, ఖమ్మం జిల్లా నుంచే ఆ ప్రక్రియను మొదలు పెడతామని హామీ ఇచ్చారు. రెవెన్యూ , సమాచార శాఖలకు చెందిన మంత్రిగా ఇప్పటికే తనకు స్పష్టత ఉందని, అధికారులతో కూడా సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఏ పద్ధతిలో చేస్తే జర్నలిస్టు సమాజానికి మేలు జరుగుతుందో , అదే పద్ధతిని అనుచరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.
జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి....కొంతమంది తన చెవిలో జోరీగ లాగా ఎన్ని చెప్పినా వినిపించుకోలేదని, భవిష్యత్తులో కూడా వినిపించుకోనని కుండ బద్దలుకొట్టారు. తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడు జర్నలిస్టులో పక్షానే ఉంటామని మరో మారు స్పష్టం చేశారు. జర్నలిస్టులతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసిన మంత్రి పొంగులేటి.. భవిష్యత్తులో కూడా ఇదే సహకారాన్ని కొనసాగిస్తానని చెప్పారు. జర్నలిస్టుల ముఖ్య నాయకులు , మూడు ప్రధాన సంఘాలు ఇంత పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతి కొద్ది రోజుల్లోనే శుభవార్త వింటారని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాస్ రెడ్డి తో ఫోన్ సంభాషణ జరిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై స్పష్టమైన విధివిధానాలను , ఒక రూట్ మ్యాప్ ను తయారు చేయాలని ఆదేశించారు. జర్నలిస్టు ప్రతినిధి బృందం వచ్చి కలుస్తుందని వారితో చర్చించి న్యాయపరమైన లాంటి చిక్కులు లేకుండా భవిష్యత్తులోనూ సమస్యలు రాకుండా ఉండే విధానాన్ని రూపొందించాలని సూచించారు.
అనంతరం మూడు సంఘాల ప్రధాన నేతలతో కూడిన జర్నలిస్టు ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ నారాయణ, టి యు డబ్ల్యూ టి జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టి .డబ్ల్యు.జే.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్, కోశాధికారి బిక్కి గోవర్ధన్ మరియు జర్నలిస్ట్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణ గట్టుపై ఆసక్తికర రాజకీయాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3హైదరాబాద్ కేంద్రంగా.. తెలంగాణ గట్టు మీద ఇంట్రెస్టింగ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా పీక్‌లెవల్ పొలిటికల్ హీట్‌ను క్రియేట్ చేస్తోంది. రేపే ఎన్నికలు ఉన్నాయన్నంతగా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ ఏ మాత్రం తగ్గడం లేదు. సరిగ్గా ఇదే టైమ్‌లో గులాబీ బాస్ కేసీఆర్ సడెన్ ఎంట్రీ ఇచ్చారు.
అంతేకాదు తాను కొడతే మామూలుగా ఉండదంటూ..కాంగ్రెస్ సర్కార్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఆయన మాటలు ఓ వైపు ప్రకంపనలు రేపుతుండగానే..మరోవైపు హస్తం పార్టీ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ అంటూ వార్త తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు.. సీక్రెట్ మీటింగ్ పెట్టుకున్నారంటూ న్యూస్ చక్కర్లు కొడుతుండటంతో టీపాలిటిక్స్‌లో హైవోల్టేజ్ హీట్ కనిపిస్తోంది.కేసీఆర్ అసెంబ్లీకి రావాలి..సర్కార్‌కు సలహాలు ఇవ్వాలంటూ..సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎన్నిసార్లు రెచ్చగొట్టినా..ఫామ్‌హౌస్‌కే పరిమితం అయిన గులాబీ బాస్ కేసీఆర్..శుక్రవారం రోజు ఎంటర్ దీ డ్రాగన్ అంటూ హాట్ కామెంట్స్‌తో న్యూస్ మేకర్ అయ్యారు. తాను కొడితే మామూలుగా ఉండదంటూ రేవంత్ సర్కార్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు.ఇలా కేసీఆర్ మాస్ వార్నింగ్ ఇచ్చారో..? లేదో..? మూడు గంటలైనా గడవక ముందే..కాంగ్రెస్ ఎమ్మెల్యేల సీక్రెట్ మీటింగ్ అంటూ ఓ వార్త బయటికి వచ్చింది. ఇద్దరు మంత్రుల తీరుపై..అసంతృప్తిగా ఉన్న కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్య మీటింగ్ పెట్టుకునారన్న వార్త..రేవంత్ సర్కార్‌లో ఒక్కసారిగా కలవరానికి దారి తీస్తే..గులాబీ శిబిరంలో మాత్రం ఉత్సాహం నింపుతోందట.సీక్రెట్ భేటీ అంటూ జరుగుతున్న ప్రచారంపై సదరు ఎమ్మెల్యేలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. మీటింగ్ లేదు..గీటింగ్ లేదంటూ చెప్పుకొస్తున్నారు. అంతేకాదు ఇదంతా కేసీఆర్ కుట్ర అంటూ మరో కోణాన్ని తెరమీదకు తెచ్చారు. అక్కడితో ఆగకుండా బీఆర్ఎస్ సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.ఇదంతా బయటికి బాగానే ఉన్నా..దాల్ మే కుఛ్ తో కాలా హై..అన్న గుసగుసలు అయితే వినిపిస్తున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ..ఏ ఒక్క పని కావడం లేదని ఆవేదనలో హస్తం పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారట. ముఖ్యంగా బిల్లులు ఇవ్వడం లేదని అమాత్యుల దృష్టికి తీసుకెళ్తే పెద్దగా పట్టించుకోవడం లేదట. ఇప్పటివరకు నాలుగు గోడల మధ్య వ్యక్తం చేస్తున్న వాళ్ల గోడే..సీక్రెట్ మీటింగ్ వరకు వెళ్ళిందన్న చర్చ బలంగా వినిపిస్తుంది.ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ఒక యువ ఎమ్మెల్యే..కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో భేటీని ఆర్గనైజ్ చేశారట. సదరు ఎమ్మెల్యే తన ఫామ్‌హౌస్‌లో డిన్నర్ ఏర్పాటు చేసి సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఆహ్వానించారట. దాదాపు పది మంది ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశానికి వెళ్లినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ భేటీలో ప్రధానంగా.. తమ ఎదురవుతున్న ఇబ్బందులపైనే చర్చించారట.డిన్నర్‌కు పిలిచిన ఎమ్మెల్యే మొదట తన నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు..అందుకు ఒకరిద్దరు మంత్రులు పెడుతున్న ఇబ్బందులను ప్రస్తావించారట. ఒక కీలక మంత్రి తనను సతాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారట. డిన్నర్‌కు అటెండ్ అయిన మిగత ఎమ్మెల్యేలు కూడా ఆయనతో కోరస్ కలిపారట. తమ పరిస్థితులను వివరించుకుంటూ గోడు వెళ్లబోసుకున్నారట.చాలామంది మంత్రులు అసలు ఎమ్మెల్యేలకు టైమ్ ఇవ్వడం లేదని సమావేశంలో చర్చించుకున్నారట. 11 మంది మంత్రులలో.. సగానికి పైగా మంత్రులు ఎమ్మెల్యేలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారట. కొందరు మంత్రులు అయితే కనీసం ఫోన్ చేసినా లిఫ్ట్ చేయట్లేదని ఫ్రస్టేట్ అయ్యారట ఎమ్మెల్యేలు. కొందరు మినిస్టర్ల గంటలకొద్దీ బయట వెయిట్ చేయిస్తున్నారని..ఇంకొందరు మంత్రులు తమ నియోజకవర్గంలో వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తున్నారంటూ అగ్గిమీద గుగ్గిలం అయ్యారట ఎమ్మెల్యేలు. ఇలా ఎమ్మెల్యేల సమావేశం..డిన్నర్ భేటీ కాస్త..సీక్రెట్ మీటింగ్ అని ప్రచారం జరిగిందట.మంత్రుల తీరుపై ఇప్పటికే ఒకసారి ఫిర్యాదు చేసినా వారిలో ఏమాత్రం మార్పు రావడం లేదని ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేశారట. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మందలించినా మంత్రుల్లో మార్పు రావడం లేదట. అమాత్యులు తమ వ్యక్తిగత పనులపై ఫోకస్ పెట్టుకుంటే..పార్టీ తీవ్రంగా నష్టపోతుందని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అంతా భావిస్తున్నారట. ఈ పరిణామాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారట.

ఇదే విషయం బయటకు లీక్ అయిందంటున్నారు.కాస్త రహస్య సమావేశమని.. అటు కాంగ్రెస్‌లో..ఇటు తెలంగాణ పాలిటిక్స్‌లో హీట్ క్రియేట్ చేస్తోంది. ఇలా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రత్యేక డిన్నర్ భేటీ..తెలంగాణ పాలిటిక్స్ లో చర్చనీయాంశంగా మారింది.

పైకి సీక్రెట్ మీటింగ్ లేదు..ఏమీ లేదని అంటున్నా దాల్ మే కుచ్ కాలా హై అన్న చర్చ అయితే జరుగుతోంది. నిజంగానే ఎమ్మెల్యేలు రహస్య భేటీ అయ్యారా లేక దీని వెనుక ఇంకేమైన మతలబు ఉందా అనేది వేచి చూడాలి మరి.

# క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

## క్రీడాకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



పెగడపల్లి క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని, క్రీడాకారుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో కీ.శే అనిరెడ్డి సత్యనారాయణ జ్ఞాపకార్థం గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీకి సంబంధించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని, విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులకు ట్రోఫితో పాటు నగదు బహుమతిని అందజేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... టోర్నీలో విజయం సాధించిన జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఆట అన్నాక గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు నిరాశ చెందకుండా మరింత కష్టపడాలనీ, ఇంత పెద్ద ఎత్తున టోర్నీని నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందిస్తున్నామని, కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ కలిసి ఉండే ఆర్గనైజేషన్ ఉంది అంటే అది కేవలం క్రీడలు, క్రీడ మైదానమే అని, క్రీడాకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర రాములు గౌడ్, చాట్ల భాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కడారి తిరుపతి, ఇనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి, పవన్ రెడ్డి, ప్రశాంత్, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెప్పల్లి గ్రామం లో అర్ధరాత్రి ఉద్రిక్తత

పెనమలూరు కంకిపాడు మండలం నెప్పల్లి గ్రామం లో అర్ధరాత్రినుంచి ఉద్రిక్తత కొనసాగుతుంది. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఒక వర్గం సిద్ధమయింది. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మరో వర్గం ఆందోళనకు దిగడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గ్రామంలోని అర్జునవాడలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సంఘటన స్థలానికి కంకిపాడు ఎమ్మార్వో, పోలీసులు చేరుకున్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

# సమ్మర్ కు ముందే కరెంట్ కు డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 3,వేసవిలో సహజంగానే విద్యుత్ డిమాండ్ అధికంగా ఉంటుంది. ఈ డిమాండ్‌ను తీర్చేందుకు డిస్కంలు ముందస్తుగానే చర్యలు చేపడుతున్నాయి. ఈసారి వేసవి ప్రారంభం కాకముందే ఈ ప్రయత్నాలను విద్యుత్ రంగ సంస్థలు ప్రారంభించాయి. గత ఏడాది మార్చి నెలలో అత్యధికంగా 15 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. కానీ ఈ సంవత్సరం వేసవి రాకముందే జనవరి నెలలోనే 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదయింది. ఇంకా ఎండలు పూర్తిగా ప్రారంభం కాకముందే ఇంత డిమాండ్ ఏర్పడితే, పీక్ సమ్మర్ సీజన్‌లో ఊహించని స్థాయిలో డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.ఈ డిమాండ్ పెరుగుదలకు కేవలం గృహ వినియోగమే కారణం కాదు. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో బాగా వర్షాలు పడి, రికార్డ్ స్థాయిలో పంట దిగుబడి సాధించడంతో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. అలాగే పారిశ్రామిక, గృహ వినియోగంలో కూడా భారీగా వృద్ధి కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా జనవరిలో 10 వేల మెగావాట్ల డిమాండ్ ఏర్పడగా, ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే 5,000 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. మొత్తంగా చూస్తే 15 వేలకు పైగా మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. ఈ ఏడాది పీక్ వేసవిలో కనీసం 17,000 నుంచి 18 వేల మెగావాట్ల డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అంచనా.
ఈ పరిస్థితులను గమనిస్తూ, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. వేసవి కాలంలో డిమాండ్‌కు తగిన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంపై తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు దృష్టి పెట్టాయి. విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షలు నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు తగిన సరఫరా ఎలా ఉందనే అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరంతరం మానిటరింగ్ చేస్తున్నారు. ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచిస్తున్నారు.గత ఏడాది జనవరిలో పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా, ఈ ఏడాది జనవరి 31న రికార్డ్ స్థాయిలో 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. ఇది గత ఏడాది పీక్ వేసవిలో ఉన్న డిమాండ్ కంటే కూడా ఎక్కువ. గత ఏడాది మార్చి 3న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్ ఏర్పడింది. ఈ ఏడాది డిమాండ్ ఎంత పెరిగినా, దానికి తగిన సరఫరా అందించేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ ఒత్తిడిని తట్టుకోవడానికి ప్రతి జిల్లాకు సీనియర్ ఇంజనీర్లను నోడల్ అధికారులుగా నియమించారు. విద్యుత్ కంట్రోల్ రూమ్ 1912ను బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచారు.పెరుగుతున్న డిమాండ్‌కు తగిన విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. సింగరేణి నుంచి రోజుకు 17 లక్షల క్యూబిక్ మీటర్ల బొగ్గు సరఫరాను నిరంతరాయంగా కొనసాగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే సోలార్ పవర్ సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరా చేయడానికి పవర్ బ్యాంకింగ్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు తెలంగాణ నుంచి విద్యుత్ సరఫరా చేసి, తెలంగాణలో డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ దిగుమతి చేసుకునే విధానాన్ని పవర్ బ్యాంకింగ్ అంటారు. ఉత్తర మరియు దక్షిణ భారతదేశాలలో విద్యుత్ వినియోగ సీజన్లలో వ్యత్యాసాలు ఉండటంతో, పవర్ బ్యాంకింగ్ ద్వారా పీక్ వేసవిలో డిమాండ్‌కు తగిన సరఫరా చేయగలమని అధికారులు తెలిపారు.

# ఇవాళ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

హైదరాబాద్,ఫిబ్రవరి 3, : ఈ నెల 4వ తేదీన తెలంగాణ అసెంబ్లీ సమావేశం కానుంది. అదే రోజు కులగణన సర్వే నివేదికను సభలో ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. ఆ రోజు ఉదయం 11 గంటలకు సభ సమావేశం కానుంది. 11 గంటలకు కులగణన సర్వే నివేదికను సభలో ప్రవేశ పెట్టనుంది సర్కార్. అదేరోజు.. ఉదయం 10 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్ లో క్యాబినెట్ సమావేశం కానుంది.

క్యాబినెట్ లో ఆమోదం పొందిన కులగణన సర్వేను 11 గంటలకు శాసనసభలో ప్రవేశ పెట్టనున్న రేవంత్ ప్రభుత్వం.అటు కులగణన నివేదిక క్యాబినెట్ సబ్ కమిటీకి అందింది. కులగణన నివేదికను ప్లానింగ్ కమిషన్ అధికారులు సబ్ కమిటీకి అందజేశారు. తెలంగాణలో 50 రోజుల పాటు కులగణన సర్వే జరిగింది. 1,03,889 మంది అధికారులు ఈ సర్వేలో పాల్గొన్నారు. 96.9 శాతం కుటుంబాలను అధికారులు సర్వే చేశారు. 3.1శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొనలేదని కమిషన్ తెలిపింది.కులగణన సర్వేలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఇది సువర్ణక్షరాలతో లిఖించదగిన రోజు అని ఆయన అన్నారు. ఈ సర్వేను అడ్డుకోవడానికి దుష్ప్రచారాలు చేశారని మంత్రి పొన్నం ఆరోపించారు.విపక్షాల కుట్రలను ఛేదించి ప్రభుత్వం ఈ సర్వేను పూర్తి చేసిందన్నారు. ఏడాదిలోనే సర్వే నివేదిక తయారు చేయడం మా చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారాయన. తెలంగాణ బలహీనవర్గాల గొంతుగా వారికి అండగా ఉండే కార్యక్రమం తమ ప్రభుత్వం చేస్తుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.కులగణన సర్వేకు సంబంధించిన రిపోర్టును ప్రణాళిక సంఘం ఇవాళ క్యాబినెట్ సబ్ కమిటీకి అందించింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోనే సబ్ కమిటీ.. ఈ నివేదికపై చర్చించింది. దాదాపు 50 రోజులు పాటు ఈ కులగణన సర్వే జరగ్గా, కోటి 10 లక్షల కుటుంబాలు ఇందులో పాల్గొన్నాయి. ఏయే కులాలకు సంబంధించి ఎంతమంది ఉన్నారు అనేదానిపై ప్రభుత్వం ఈ సర్వేలో ప్రధానంగా దృష్టి సారించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఎంత ఉండాలి అనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించింది.55.85 శాతం మంది బీసీలు ఉన్నారని కులగణన సర్వేలో తేలినట్లుగా తెలుస్తోంది. సర్వే నివేదికపై క్యాబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. త్వరలో మంత్రివర్గం ప్రత్యేకంగా సమావేశం కానుంది. అందులో కులగణన సర్వే నివేదికపై చర్చించనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశంలో సర్వేకు సంబంధించిన నివేదికను ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు, ఇతర కులాలకు ఎంత మేర శాతం రిజర్వేషన్లు కల్పించాలి అనేదానిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.
మంత్రివర్గ ఉప సంఘానికి కులగణన సర్వే చేరింది. దీనిపై తెలంగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, అధికారులు వివరాలు తెలిపారు. బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అవసరమైన వివరాల సేకరణకు కులగణన చేసినట్లు ఉతమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నట్లు వివరించారు. 96.9 శాతం (3.50 కోట్లు) మంది ఈ సర్వేలో పాల్గొని వివరాలు నమోదుచేసుకున్నారని తెలిపారు. 3.1 శాతం (16 లక్షల) మంది పలు కారణాలతో వివరాలు ఇవ్వలేదని చెప్పారు.
బీసీ జనాభా లెక్కించాలనేది తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కోరిక అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. భారత్‌లో ఇటువంటి సర్వే ఎక్కడా జరగలేదని తెలిపారు. వెనుకబడ్డ తరగతుల వారికి న్యాయం చేయాలని తమ ఆకాంక్ష అని ఉత్తమ్ చెప్పారు.

కులగణన ప్రకారం వివరాలు

తెలంగాణలో మొత్తం ఓసీల జనాభా 15.79 శాతం
ముస్లిం మైనారిటీల జనాభా 12.56 శాతం
ముస్లిం మైనారిటీ ఓసీల జనాభా 2.48 శాతం
బీసీల జనాభా 46.25 శాతం
ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల సంఖ్య 56.33 శాతం
ముస్లి మైనారిటీల బీసీల జనాభా 10.08 శాతం
ఎస్టీల జనాభా 10.45 శాతం
ఎస్సీల జనాభా 17.43 శాతం

# మెట్రోకు పైసల్లేవ్

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి :- ఫిబ్రవరి 3, ఫిబ్రవరి 3, హైదరాబాద్ ప్రజా రవాణాలో మెట్రోది కీలక పాత్ర. నగరంలో ప్రతి రోజూ దాదాపు 5 లక్షల మంది మెట్రోలో ప్రయాణాలు సాగిస్తుంటారు. నగరం ఓ మూల నుంచి మరో మూలకు వేగంగా, సుఖవంతంగా చేరుకునేందుకు ఎక్కువ మంది ప్రయాణికులు మెట్రోను ఆశ్రయిస్తుంటారు.

ప్రస్తుతం ఎల్బీనగర్- మియాపూర్, జేబీఎస్- ఎంజీబీఎస్, నాగోల్- రాయదుర్గం మూడు కారిడార్లలో మెట్రో పరుగులు పెడుతోంది. దాదాపు 30కి పైగా ట్రైన్లు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. నగర విస్తరణ దృష్ట్యా మరిన్ని ప్రాంతాలకు మెట్రోను విస్తరించాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయ్యింది.మెట్రో సెకండ్ ఫేజ్‌లో భాగంగా.. కొత్తగా ఐదు కారిడార్లకు సిద్ధమయ్యారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్-హయత్‌నగర్‌కు, ఎల్బీనగర్ నుంచి శివరాంపల్లి మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి, ఎంజీబీఎస్ నుంచి ఓల్డ్ సిటీ మీదుగా చాంద్రాయణగుట్టకు, మియాపూర్ నుంచి పటాన్‌చెరు, మైండ్ స్పేస్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రోను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు ప్రాజెక్టు డీపీఆర్ సైతం సిద్ధం చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపారు. పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి సహా, ఇతర మంత్రులు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేశారు. అయితే కేంద్ర బడ్జెట్‌లో మెట్రోకు కేటాయింపులు పూర్తి స్థాయిలో జరగలేదు. దేశవ్యాప్తంగా మెట్రో రైలు ప్రాజెక్టులకు కేవలం రూ.31వేల కోట్ల కేటాయింపులు మాత్రమే జరిగాయి.హైదరాబాద్ మెట్రోకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అడిగినప్పటికీ బడ్జెట్‌లో ఎక్కడా ప్రత్యేక ప్రస్తావన జరగలేదు. రూ.24 వేల కోట్ల అంచనా వ్యయంతో హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్ నిర్మించతలపెట్టగా.. బడ్జెట్‌లో నిధులు మాత్రం కేటాయించలేదు. దేశవ్యాప్తంగా రూ.31 వేల కేటాయిస్తే అందులో హైదరాబాద్ మెట్రోకు ఏ మేరకు నిధులు దక్కుతాయోనన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కేంద్ర ప్రభుత్వం చేయూత అందిస్తేనే మెట్రో సెకండ్ ఫేజ్ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవటంతో.. ఇప్పట్లో ప్రాజెక్టు పట్టాలెక్కే అవకాశం లేకుండా పోయిందని అధికారులు అంటున్నారు.ఇక హైదరాబాద్ రూపురేఖలను మార్చేసేందుకు మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు చేపట్టగా.. ఆ ప్రాజెక్టు నిధులు కేటాయించాలన్న ప్రభుత్వ వినతులను కూడా కేంద్రం పట్టించుకోలేదు. వేలాది కోట్ల రూపాయల మూసీ ప్రాజెక్టుకు.. బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా దక్కలేదు.

# ఏప్రిల్ ఫస్ట్ నుంచి భారీగా పెరగనున్న భూములు

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి :- ఫిబ్రవరి 3,ఫిబ్రవరి 3, తెలంగాణలో భూములు కొనాలనుకునేవారికి బిగ్ షాక్ తగలనుంది. మరికొన్ని రోజుల్లో భూముల విలువలు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తాజాగా పలు నివేదికల ఆధారంగా మార్కెట్ విలువల్లో భారీ వ్యత్యాసాలున్నట్లు గుర్తించిన సర్కార్.. పలు సవరణ ప్రతిపాదనలు రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. బహిరంగ మార్కెట్, రిజిస్ట్రేషన్ శాఖ పుస్తక విలువలకు చాలా తేడా ఉండటంతో భూములు, ఆస్తుల విలువలను హేతుబద్ధీకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. భూముల విలువను 100 నుంచి 400 శాతం వరకు పెంచేందుకు ఇప్పటికే రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.ఇక ఏప్రిల్ 1 నుంచి కొత్త మార్కెట్ విలువలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందట. ప్రతి సంవత్సరం శాస్త్రీయ పద్ధతిలో భూముల విలువ పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారట. దీతో రాష్ట్రంలో 6ఏళ్ల తర్వాత భూముల విలువలు పెంచడానికి రంగం సిద్ధంచేయగా.. ఆయా ప్రాంతాలను బట్టి 15-30 శాతం ఫ్లాట్లు, స్థలాల విలువను 4 రెట్లు పెంచే అవకాశం ఉంది. అయితే భూముల వాల్యూ అమాంతం పెరిగితే రియల్‌ఎస్టేట్ రంగం నష్టపోయే అవకాశం కూడా ఉండటంతో శాస్త్రీయంగా పద్ధతిలో మదింపు చేసి, విలువ పెంచాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారట. ప్రస్తుతం చదరపు అడుగు ఫ్లాట్ ధర రిజిస్ట్రేషన్ నగరాల్లో రూ.3200 ఉంది. అయితే దీనిని 60 శాతానికి మించకుండా రూ.5120 వరకు మాత్రమే పెంచాలని యోచిస్తోంది. హైదరాబాద్ లోని కొండాపూర్, గచ్చిబౌలిలో రిజిస్ట్రేషన్ శాఖ విలువ గజానికి రూ.26700గా ఉండగా.. కమర్షియల్ స్థలానికి రూ.44900 ఉంది. బుద్వేల్‌లో ఎకరా రూ.20 కోట్లు వరకు పలకగా.. మహేశ్వరంలో గజం రూ.2100 ఉంది. ఇక కమర్షియల్ స్థలం రూ.10,200 ఉంది. నార్సింగ్‌లో రూ.23800, రాయదుర్గంలో రూ.44900, బుద్వేల్‌లో రూ.10200, మణికొండలో రూ.23900గా కేటాయించారు. మహేశ్వరం లాంటి చోట్ల రూ.2100 ఉన్న విలువను 400 శాతం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. వ్యవసాయ భూములు, స్థలాలకు ప్రస్తుత విలువను సవరించి 200 శాతం పెంచనున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో గజం ధర రూ.1000 ఉంటే దాన్ని రూ.3 వేల వరకు పెంచాలనే ప్రతిపాదనలున్నట్లు సమాచారం. 2023-24 రిజిస్ట్రేషన్ శాఖకు 14,588 కోట్ల ఆదాయం వచ్చింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.15 వేల కోట్ల రాబడి వస్తుందని భావిస్తున్నారు. ఫ్లాట్ల నుంచి 35.1 శాతం అంటే రూ.5,115 కోట్లు సమకూరుతోంది. ప్లాట్ల నుంచి 22.8 అంటే రూ.3322 కోట్లు. ఇళ్ల రిజిస్ట్రేషన్ల ద్వారా 19.5 అంటే రూ.2838 కోట్లు. వ్యవసాయ భూములు 11.4 శాతం రూ.1668 కోట్లు, నాన్-రిజిస్టర్ 11.3 శాతం రూ.1645 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతోంది.

# తెలంగాణలో ఆగని రైలు...

సికింద్రాబాద్, ఫిబ్రవరి 3, కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రైల్వేకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర బడ్జెట్ మొత్తం త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్ కేంద్రంగానే రూపొందించారు తప్పా.. మిగతా రాష్ట్రాల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్నారు. ముఖ్యంగా.. కోకాపేట కోచ్ ఫ్యాక్టరీ పై ఎలాంటి స్పందన లేకపోవడాన్ని రాష్ట్ర నాయకత్వం విమర్శిస్తోంది. రైల్వేస్టేషన్ ఆధునీకరణ, డబ్లింగ్ పనులకు కూడా బడ్జెట్లో పెద్దగా కేటాయింపులు జరపలేదని అంటున్నారు. బడ్జెట్లో రైల్వేలకు భారీ నిధుల ప్రకటన ఉంటుందని మొదటి నుంచి ఆశ పెట్టుకున్నారు. కానీ అనుకున్న అంచనాలకు దరిదాపుల్లోనూ కేటాయింపులు రాలేదు.రైల్వే శాఖకు మొత్తంగా రూ.2,65,200 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా.. అందులో అత్యధికంగా భద్రత, ఎలక్ట్రిఫికేషన్ కి కేటాయించారు. రైల్వే బడ్జెట్ లో పెన్షన్ ఫండ్ కింద రూ.66 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపిన కేంద్రం.. కొత్త లైన్లు వేయటానికి రూ.3,235 కోట్లు వెచ్చించనుంది. రైల్వే సేఫ్టీ ఫండ్ కు రూ.45,000 కోట్లు కేటాయిస్తూ నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలు చేశారు. కాగా.. ఈ మొత్తం బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపించారంటూ తెలంగాణ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిగతా బడ్జెట్ తో పాటు రైల్వే బడ్జెట్ లో ను రాష్ట్రానికి నిరాశ మిగిల్చారని అంటున్నారు. రాష్ట్రంలో విపక్ష పార్టీ అధికారంలో ఉండటంతోనే ఈ వివక్ష చూపించారు అంటున్న రాష్ట్ర నాయకులు.. బీహార్ల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్కడే భారీగా నిధులు కేటాయించిందని, తెలంగాణ ప్రభుత్వానికి మాత్రం మొండి చెయ్యి చూపిందని ఆగ్రహిస్తున్నారు.కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులకు భారీగా కేటాయింపులు చేస్తారని తెలంగాణ ప్రభుత్వం ఆశించింది. ఇందుకోసం ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్న కొత్త రైల్వే మార్గాలు, రైళ్లు, అదనపు లైను నిర్మాణానికి ఏకంగా రూ.83 వేల కోట్ల అవసరమవుతాయని అంచనాలు వేసిన రాష్ట్ర అధికారులు.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నపాలు పంపించారు. తెలంగాణలోని ఇంకా తొమ్మిది జిల్లాలకు అసలు రైలు మార్గమే లేకపోవడంతో ఆయా జిల్లాలకు రైల్వే సౌకర్యం కల్పించాలని తెలంగాణ వాసులు ఎప్పటినుంచో కోరుతున్నారు. అయినా వీటిలో వేటిపై కేంద్రం కరుణ చూపించలేదు.తెలంగాణ ప్రభుత్వం రైల్వే ప్రాజెక్టులో నిధులు దక్కుతాయని ఆశించిన వాటిలో వేటికీ నిధులు దక్కలేదు. హైదరాబాద్ నగరంలో మెట్రో రైల్ రెండో దశ విస్తరణను పెద్ద స్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం ఆశించగా నిరాశే ఎదురైంది. కొత్తగా నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రీజనల్ రింగ్ రైల్వే లైన్ నిర్మిస్తామని కేంద్రంలో గతంలో తెలపగా.. దానికి రూ.12,500 కోట్లు కావాలని ప్రాథమిక అంచనా వేశారు. ఈ విషయమై కేంద్రం నోరు మెదపలేదు.శంషాబాద్ విమానాశ్రయం నుంచి విజయవాడకు 220 కిలోమీటర్ల వేగంతో వెళ్లే సెమీ హై స్పీడ్ రైల్వే ప్రాజెక్టుకు గతేడాది రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. దీని సర్వే ఏడాదిగా జరుగుతుండగా.. ఈ ప్రాజెక్టుకు ఎటువంటి నిధులు కేటాయింపులు చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. వీటితో పాటే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కానీ, రాష్ట్రంలో మూడు రైల్వే లైన్ నిర్మాణం గురించి కానీ కేంద్రం పెద్దగా పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు

# తెలంగాణకు కొత్త ఎయిర్ పోర్టులు

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి :- ఫిబ్రవరి 3, తెలంగాణలో ఎయిర్‌పోర్టులు చాలా తక్కువ. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగు, ఐదు ఎయిర్‌పోర్టులు ఉంటే.. రాష్ట్రంలో మాత్రం హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎక్కటే దిక్కు. బేగంపేట ఎయిర్‌పోర్టు వీఐపీల కోసం వినియోగిస్తుండగా.. వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్టు నిజాం కాలంలో సేవలందించేది. ప్రస్తుతం మాత్రం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కీలక ప్రకటన చేశారు. పొరుగు రాష్ట్రాల్లో బస్ డిపోల మాదిరిగా ప్రతి 150 కి.మీ ఎయిర్‌పోర్టులు ఉంటే తెలంగాణలో మాత్రం అందుబాటులో లేవని చెప్పారు. రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ మేరకు వరంగల్ మామునూరు, కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులు నిర్మించాలని డిసైడ్ అయ్యారు. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు సైతం పంపించారు.తాజాగా.. తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటుపై ఆశలు చిగురిస్తున్నాయి. తాజా కేంద్ర బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా... 120 కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని నాలుగు ప్రతిపాదిత ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. ప్రస్తుతం వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టుకు 696.14 ఎకరాల భూమి ఉంది. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు మరికొంత భూమి అవసరమని ఎంఎ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో 253 ఎకరాలను ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అదనంగా కేటాయింలు చేసింది. ఇక్కడ బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు అడుగులు పడే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.ఇక కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కూడా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇక్కడ కూడా ప్రభుత్వ భూములు భారీగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మించనుండగా.. ఏఏఐ బృందం ఇప్పటికే ఫీజిబిలిటీ పరీక్షలను నిర్వహించింది. కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేస్తామని తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో వరంగల్ మామునూరు, కొత్తగూడెం ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ఈ ఏడాదిలోనే అడుగులు పడనున్నాయి.

# కేసీఆర్ వైల్డ్ ఫైరేనా...



మెదక్‌ప్రజాబలం ప్రతినిధి :- ఫిబ్రవరి 3,తెలంగాణ గట్టుపై సరికొత్త రాజకీయం.రోజుకో హాట్ టాపిక్. ఎన్నో పొలిటికల్ ఇష్యూస్. డెవలప్‌మెంట్ ఏదైనా రాజకీయమంతా ఆయన చుట్టే. విమర్శ అయినా..పొగడ్తా అయినా..ఆయన మౌనంగా ఉన్నా..మాట్లాడినా..అన్నింటా గులాబీ దళపతి ప్రస్తావన ఉండాల్సిందే. సీఎం రేవంత్ సవాల్ చేసినా..మంత్రులు రెచ్చిగొట్టినా సైలెంట్‌గా ఉంటూ.. ఇటు బీఆర్ఎస్ పార్టీలో అటు ప్రజల్లో..పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తిరేపుతూ వచ్చిన కేసీఆర్ ఎట్టకేలకు మౌనం వీడారు.ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో జహీరాబాద్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగిన గులాబీ బాస్..గంభీరంగా అన్నీ గమనిస్తున్నానని చెప్పారు. తాను కొడితే మామూలుగా ఉండదంటూ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ శక్తి ఏందో కాంగ్రెస్ వాళ్లకు చూపించి మెడలు వంచుతామన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు సంతోషంగా లేరన్న కేసీఆర్..కాంగ్రెస్ వాళ్లు దొరికితే ప్రజలు కొట్టేలా ఉన్నారని హాట్ కామెంట్స్ చేశారు.తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేసి ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని చెప్పారు. భూముల ధరలు అమాంతం పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన గులాబీ బాస్.. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలంటూ గులాబీ క్యాడర్‌కు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి నెలాఖరున భారీ బహిరంగ సభ పెడుతున్నామని.. అందరూ తప్పకుండా రావాలన్నారు కేసీఆర్.కాంగ్రెస్‌పై అంతటా అసంతృప్తే ఉందన్న ఆయన.. రైతుబంధుకి రాంరాం, దళితబంధుకు జైభీం చెబుతారని ఆనాడే చెప్పానని గుర్తు చేశారు. మంచేదో చెడేదో ప్రజలకు తెలిసి వచ్చిందని..కైలాసం ఆడితే పాము మింగినట్లు అయిందని..కాంగ్రెస్ పాలనను ఉదహరించారు కేసీఆర్. మాట్లాడితే ఫామ్ హౌస్..ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారని..ఫామ్ హౌస్‌లో పంటలే ఉంటాయని చెప్పుకొచ్చారు గులాబీ బాస్.గులాబీ దళపతి మౌనం వీడటం ఇప్పుడు ఆసక్తి రేపుతోంది. నాలుగు ప్రభుత్వ పథకాలు అమలుపై కన్ఫ్యూజన్..రైతు బంధు ఆలస్యంపై ప్రజల్లో అసంతృప్తి ఉన్న వేళ కేసీఆర్ సమరమే అంటూ ప్రకటించడం గులాబీ క్యాడర్‌లో జోష్ నింపుతోంది. అయితే ముందస్తు వ్యూహం ప్రకారమే ఫిబ్రవరి నుంచి ప్రజాక్షేత్రంలోకి రాబోతున్నారట కేసీఆర్.సంక్రాంతి పీడ దినాలు అయిపోయాక జనవరి 15 తర్వాత ఫీల్డ్‌లోకి దిగాలని భావించారు కేసీఆర్. ఇంకాస్త టైమ్ ఇచ్చి ఇప్పుడు ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభ పెడతామంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని భావించే కేసీఆర్..ఇప్పటివరకు ఆగారని..ఇక ఫుల్ టైమ్ పబ్లిక్‌లోనే ఉండేలా ప్లాన్ చేస్తున్నారని చెప్తున్నారు గులాబీ నేతలు. కాంగ్రెస్ వైఫల్యాల మీద సమరభేరి పూరిస్తామంటున్నారు. భారీ పబ్లిక్ మీటింగ్ పెట్టి రేవంత్ సర్కార్ ఫెయిల్యూర్స్‌ను ఎండగడతామని..ఇక జనంలోనే ఉంటామని చెప్పుకొస్తున్నారు.కేటీఆర్, హరీశ్‌రావు.. ప్రభుత్వంపై పోరాడుతూ ఫుల్ యాక్టివ్‌గానే ఉన్నప్పటికీ, కేసీఆర్ మీడియాలో కనిపించని లోటు మాత్రం స్పష్టంగా కనిపిస్తోందని..అటు ప్రజలు, ఇటు రాజకీయ వర్గాల్లో అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ మౌనం వీడటం ఆసక్తిని రేపుతోంది. ఈ మధ్యే కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలన..సీఎం రేవంత్‌పై పబ్లిక్ ఒపీనియన్ ఏంటో తెలుసుకునేందుకు కేసీఆర్ ఓ సర్వే చేయించినట్లు వార్తలు వచ్చాయి.కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత పరిస్థితుల్లో 10శాతం ఓట్లు తగ్గాయని కేసీఆర్ చేయించిన సర్వేలో తేలిందట. ఆ సర్వే రిపోర్టుకు తగ్గట్లుగానే ప్రస్తుత పరిస్థితులు కూడా ఉన్నాయని..తాను పొలిటికల్ పిచ్‌లోకి దిగడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట గులాబీ బాస్.ఇప్పటికే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వస్తోంది బీఆర్ఎస్. రైతు ధర్నాల్లో కేటీఆర్..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కార్నర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కాంగ్రెస్ ఏడాది పాలన అయిపోవడంతో..ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ భారీ సభ పెట్టబోతున్నారట. ప్రత్యేకంగా పాటలు కూడా సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక బృందం పాటల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు..వాటి అమలు, ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ సమయంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సాంస్కృతిక బృందాలతో ప్రత్యేకంగా వీడియోలు రూపొందించే పనిలో గులాబీ నేతలు ఉన్నట్లు చెబుతున్నారు. షార్ట్ ఫిలిమ్స్ రూపొందించి ప్రభుత్వం ఏయే రంగాల్లో విఫలమైందో వివరించే ప్రయత్నం చేస్తున్నారట.బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయ రంగం ఎలా ఉండే..ఇప్పుడెలా ఉంది? ఐటీ పరిస్థితి ఏంటి? ప్రభుత్వ పథకాల అమలు ఎలా ఉంది? రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో ప్రభుత్వ వైఫల్యాలు ఎలా ఉన్నాయి.. ఇలా అన్ని అంశాలు ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారం చేయబోతున్నారట. అందుకోసం ఇప్పటికే అంతా సిద్ధం చేసి పెట్టినట్లు సమాచారం.ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభతో కేసీఆర్ ప్రజల ముందుకు వచ్చి..ఆ తర్వాత జిల్లాల పర్యటనలు వెళ్లే అవకాశం ఉందన్న టాక్ కూడా వినిపిస్తోంది. సరైన టైమ్ చూసి ప్రభుత్వ వైఫల్యాలపై గళమెత్తాలని కేసీఆర్ భావిస్తున్నారని..ఇప్పుడు జనాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని దాన్ని క్యాచ్ చేసుకోవాలని అనుకుంటున్నారని తెలుస్తోంది. చూడాలి మరి గులాబీ బాస్ వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయో.

# కారును ఢీకొన్న విట్ కాలేజీ బస్సు

## భారీగా ట్రాఫిక్ జాం

తాడేపల్లి ఉండవల్లి సెంటర్లో కారును విట్ కాలేజీ బస్సు ఢీకొట్టింది. దాంతో అక్కడ ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. సోమవారం ఉదయం స్కూల్స్ కి కాలేజీకి ఉద్యోగాలకి వెళ్ళవలసిన వారు ఇబ్బంది పడ్డారు. కాలేజీ బస్సులు మితిమీరిన వేగంతో నడపడంతో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బస్సులకు స్పీడ్ కంట్రోల్ లాక్స్ లేకపోవటంతో మరో కారణం. ప్రతిరోజు ఉండవల్లి సెంటర్ లో ఎక్కువగా ట్రాఫిక్ ఉన్న సమయంలో ఒక్క పోలీస్ కూడా లేకపోవటం గమనార్హం. విఐపిలు వస్తున్నారంటే రోడ్డంతా ఆక్రమించి ట్రాఫిక్ అంత క్లియర్ చేసే పోలీసులు పిల్లలు, విద్యార్థులు, ఉద్యోగస్తుల ఇబ్బందిని పట్టించుకోవడంలేదని స్థానికుల ఆరోపణ.

# పైన పటారం... లోన లొటారం

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి :- ఫిబ్రవరి 3,ఫిబ్రవరి 4, బీఆర్ఎస్.. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ప్రతిపక్షానికి పరిమితం చేశారు. అధికారం అనుభవించినంతకాలం కలిసి ఉన్న నేతలు ఇప్పుడు ఎవరికి వారు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. బావా, బావ మరుదులు అయిన హరీశ్‌రావు, కేటీఆర్ మధ్య కోల్డ్ వార్ జరుగుతోంది. కవిత తనదారి తాను చూసుకుంటోంది.తెలంగాణ ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్‌కు రాష్ట్రంలో ఇప్పటికీ మంచి గుర్తింపు ఉంది.

ఆ పార్టీ కూడా ఆ సెంటిమెంటునే అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నాయి. కష్టం వచ్చిన ప్రతీసారి ఆ పార్టీ నేతలకు జై తెలంగాణ నినాదం గుర్తొస్తుంది. ఇక ఎంత సెంటుమెంటు రాజకీయాలు చేసినా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి పరాభవం తప్పలేదు. ఓటమికి అనేక కారాణాలు ఉన్నాయి. అధికారంలో ఉన్ననన్ని రోజులు అందరూ కేసీఆర్ మాటకు కట్టుబడి పనిచేశారు. కాదు చేసినట్లు నటించారు. అధికారం పోగానే ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. ఇప్పుడు పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న కేటీఆర్, హరీశ్‌రావు మధ్య కూడా పొసగడం లేదని తెలుస్తోంది. ఓటమి తర్వాత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఇక కవిత తన సొంత జిల్లా నిజామాబాద్ రాజకీయాలపై దృష్టి పెడుతున్నారు. ఈ తరుణంలో కేటీఆర్, హరీశ్‌రావు ఎవరికి వారు అన్నట్లుగా కార్యక్రమాలు నిర్వహించడం పార్టీ కేడర్‌లో అయోమయం నెలకొంది. కేడర్ మద్దతు కోసం ఒకరిని మించి ఒకరు రాజకీయం చేస్తున్నారు. ఇప్పటికే పలు సందర్భాల్లో పోటీపోటీ కార్యక్రమాలు నిర్వహించి పార్టీలో కొత్త చర్చకు దారితీశారుఅధికారం కోల్పయి డీలా పడిన కారు పార్టీకి మరమ్మతులు చేయాల్సిన గులాబీ అధినేత కేసీఆర్.. పట్టించుకోవడం మానేశారు. ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ఆయన.. ఓడించిన ప్రజలతో మాకేం పని అన్నట్లు దూరంగా ఉంటున్నారు. అడపా దడపా ఫాంహౌస్‌కు తనను కలిసేందుకు వచ్చేవారితో మీటింగ్‌లు పెడుతూ టైంపాస్ చేస్తున్నారు. ఇక అసెంబ్లీలో బీఆర్ఎస్ బరువు, బాధ్యతలు మోస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు ఇప్పుడు పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీ క్యాడర్‌ను తమవైపు తిప్పుకోవడానికి పోటీ పడుతున్నారు. దీంతో ఎటు వెళ్లాలో తెలియక కార్యకర్తలు సతమతమవుతున్నారు.పదవీకాలం ముగిసిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఇటీవల గులాబీ నేతలు సత్కరించారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరూ హాజరవుతారని అంతా భావించారు. తీరా చూస్తే కేటీఆర్ ఒక్కరే వచ్చారు. తాజాగా అంబేద్కర్ విగ్రహాలను వేర్వేరుగా ఇద్దరూ ఒకేరోజు ఆవిష్కరించడం చర్చనీయాంశమైంది. సిద్దిపేట జిల్లా రంగదాంపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఒకేరోజు ఇద్దరు వేర్వేరుగా ఆవిష్కరించడం తెలంగాణలో వైరల్‌గా మారింది. బీఆర్ఎస్‌లో అనైక్యత ఇప్పుడు కోల్డ్ వార్‌ను బయట పెడుతున్నాయి.గులాబీలో కీలక నేతలు అయిన కేటీఆర్, హరీశ్‌రావు మధ్య ఎప్పటి నుంచో కోల్డ్‌వార్ జరుగుతోంది. కానీ, పైకి ఐక్యతారాగం జపిస్తున్నాన్న వాదనలు ఉన్నాయి. అధికారంలో ఉన్నప్పుడు కలిసి ఉండకుంటే బాగుండదు అన్నట్లుగా ఉన్నారు.కానీ ఇప్పుడు ఎవరిదారి వారు చూసుకుంటున్నట్లు వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు చూస్తే అర్థమవుతోంది. ఇద్దరి నేతల తీరుతలో కేడర్‌లో అయోమయం నెలకొంది. మరి దీనిని కేసీఆర్ ఎలా సరిదిద్దుతారో చూడాలి

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి :-** :జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

### జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి :-** , గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లుజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు..ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# కాంగ్రెస్ నిరసనలు అర్ధరహితం

### కొడంగల్ కు ఇచ్చిన నిధులు మిగతా నియోజకవర్గాలకు ఎందుకు ఇవ్వడం లేదు ?

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి :-** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని పలువురు మేధావులు,విద్యావేత్తలు ప్రశంస్తుంటే బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణాకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు చేపట్టిన నిరసనలు అర్ధరహితమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతేకాకుండా గతేడాది నుండి తెలంగాణాకు కేంద్రం రూపాయి ఇవ్వలేదని మాట్లాడడం సిగ్గుచేటని ఆరు గ్యారంటీల అమలు విషయంలో తెలంగాణా ప్రజల ద్రుష్టి మరల్చడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమే ఈ నిరసనలు అన్నారు. ఇటీవలి కాలంలో బిఆరెస్ నాయకులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఢిల్లీకి పోవడం ఇప్పడికి ఇరవై ఎనిమిదోసారి అని వెటకారంగా వ్యాఖ్యనించినప్పుడు భారతదేశం అంటే ఫెడరల్ ప్రభుత్వం అని రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి హోదాలో ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిస్తే తప్పేంటని ఇలా చేయడం వల్లనే గత పది నెలల్లో కేంద్రం నుండి తెలంగాణాకు యాభై వేల కోట్ల రూపాయలు నిధులు తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురామిరెడ్డి, కడియం కావ్య, సురేష్ శెట్కార్, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవులు బహిరంగంగ ప్రకటించిన విషయం కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొడంగల్ కు కేటాయించిన నిధులు మిగతా నియోజకవర్గాలకు ఎందుకు కేటాయించలేదని ముఖ్యమంత్రి, మంత్రుల ఇంటి ముందు నిరసనలు తెలియజేస్తే బాగుండేదని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు దమ్ముంటే ఆరు గ్యారంటీల అమలు విషయంలో ఎమ్మెల్యేలను మంత్రులను ఎక్కడికక్కడ నీలదీస్తే హర్షిస్తామని హితవు పలికారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాలా తిరుపతి, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, నాయకులు మోహన్ రెడ్డి, కాశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు..

# శారదా పీఠంలో ఘనంగా వార్షక మహోత్సవాలు

విశాఖపట్నం విశాఖ శ్రీ శారదా పీఠం లో 28వ వార్షిక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసములు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు అదిక సంఖ్యలో చిన్నా రులు తొలి అక్షరాలు దిద్దారు.సర స్వతీ దేవి ఆవిర్భావ రోజు అయిన పవిత్ర వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయించ డంతో శుభం జరుగుతుందని తల్లితండ్రుల భావన.ఈ మహోత్స వంలో విశాఖపట్నం నుంచే కాకుం డా ఒరిస్సా, తెలంగాణ వంటి ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు. తమ పిల్లలకు విశా ఖ శ్రీ శారదా పీఠంలో అక్షరాభ్యాసం చేయించడం తమ అదృష్టంగా భావిస్తున్నట్టు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.?

# తెలుగు రాష్ట్రాలలో మొదలైన ఎన్నికల సందడి

హైదరాబాద్ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి సోమవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలైంది.తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి వాతావరణం మొదలైంది. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు, ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. ఈ క్రమంలోనే సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫి కేషన్ విడుదల కానుంది. ఇందులో భాగంగా సోమవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు అయింది. నామినేషన్ల స్వీకారానికి ఈ నెల 10 తుది గడువుగా నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తారు.అనంతరం ఈ నెల 11వ తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. 13వ తేదీని నామినేషన్ల ఉపసంహరణ కు అవకాశం ఉంటుంది. ఇదే నెల 27న పోలింగ్ నిర్వహించి, మార్చి 3న ఓట్ల లెక్కింపు నిర్వహించ నున్నారు.

### బస్సు సీటు కోసం బస్టాండ్ లో జుట్టు పట్టుకొని కొట్టుకున్న మహిళలు

భూపాలపల్లి జిల్లా: ఫిబ్రవరి 03 సాధరణంగా కొందరు మహిళలు గొడవకు దిగారంటే వారిని విడిపించడం చాలా కష్టం. మధ్యలోకి వెళ్లి విడిపించే ప్రయత్నం చేసిన వారి పని ఖతం అనే చెప్పాలి. అంతలా గొడవ పడతారు. ఆ గొడవ మాటల వరకు అయితే ఓకే కానీ.. చేతుల వరకు వెళ్లిందంటే అంతా సంగతి. నడిరోడ్డు అయినా పట్టించుకోరు. జుట్టు పట్టుకుని కొట్టుకుంటారు.జుట్టు పట్టుకుని పోట్టు పోట్టు కొట్టుకున్నతాజా సంఘటన భూపాల పల్లి జిల్లా కాళేశ్వరం బస్టాం డులో చోటు ఈరోజు మధ్యాహ్నం చేసుకుంది, కాలేశ్వరం బస్టాండ్ లో బస్సు కోసం వేచి చూడగా అర్ధ గంట తర్వాత ఒకే ఒక్క బస్సు రావడంతో సీటు కోసం ఒకరినొకరు దూషించుకుంటూ తీవ్రంగా దాడి చేసుకున్నారు. జుట్టు పట్టుకొని మరీ కొట్టుకున్నారు.ఈరోజు వసంత పంచమి కావడంతో భక్తులకు సరిపడా బస్సు లేకపోవడంతో తరచూ ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటున్నయని, మహిళ ప్రయాణికులు వాపోతున్నారు.

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్



**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి :-** శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పని చేస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. సోమవారం జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ లో 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది. మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా అశోక్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ముందుగా జిల్లా ఆర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ కిరణ్ కుమార్ ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారని ఏఆర్ అదనపు ఎస్పీ బీమ్ రావు, ఎస్పీ కి వివరించారు.అనంతరం ఎస్పీ మట్లాడుతూ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొత్తం ఒకే దగ్గరకు వచ్చి శిక్షణా సమయంలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తు చేసుకునే అవకాశం మోబిలైజేషన్ ద్వారా కలుగుతుందని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు.ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటు చేసిన అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీమ్ రావు ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,రామకృష్ణ ,వేణు, రిజర్వ్ సబ్- ఇన్స్పెక్టర్ లు, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతీ ఆలయానికి పోటెత్తిన భక్తులు

### సరస్వతిదేవి అవతారంలో శ్రీలలితమాత

### వసంత పంచమికి చిన్నారులకు అక్షర అబ్యాసం



**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి :-** వసంత పంచమినీ పురస్కరించుకొని సోమవారం ఆలయాలకు భక్తులు పోటెత్తారు.జగిత్యాల సమీపంలోని నూకపెల్లి సరస్వతీ ఆలయం, జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితామాత ఆలయంలో అమ్మవార్లకు భక్తులు, సుహాషిణిలు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేసీన మహిళలు ఆలయంలో లలిత సహస్రనామా పారాయణం చేశారు. వసంత పంచమి సందర్భంగాలలితామతాను సరస్వతి దేవిగా అలంకరించగా భక్తుల లలితామాతా నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది.ఆలయ అర్చకులు పాలెపు అజయ్ శర్మ ,ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూపలు సరస్వతీ మాతాకు ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు, పలకలు అందజేసి చిన్నారులను ఆశీర్వధించారు.జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తో పాటు బొడ్డు వనిత, రుచిత, అయిలేని శ్రీనివాస్ రావు, తదితర భక్తుల గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు.ఈ కార్యక్రమంలో 108 శ్రీ చక్ర సహిత లలితామత ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప,ఆలయ ట్రస్టీ సభ్యులు, సభ్యులు,మాతలు పాల్గొన్నారు.వసంత పంచమి సందర్భంగా జగిత్యాల నూకపల్లి సరస్వతి మాతా



ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఆలయ పూజారి చిన్నారులకు అక్షరాభ్యసం కార్యక్రమం నిర్వహించారు.పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.జగిత్యాల జిల్లాలోని ప్రముఖ ఆలయాలైన ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహా స్వామి, కొండగట్టు ఆంజనేయ స్వామి, పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి, కోటిలింగాలలో కోటేశ్వరా స్వామి ఆలయాలు వసంత పంచమి సందర్భంగా భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేయగా ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి.

# మిస్సింగ్ బాలుడు ట్రేస్డ్

విజయనగరం అదృశ్యమైన బాలుడ్ని మూడు రోజుల్లో అగర్తలాలో పోలీసులు కనుగొన్నారు. విజయనగరం మండలం కోరుకొండ సైనికల్ స్కూలులో 8వ తరగతి చదువుతున్న ఉత్కర్ష్ బనాకా (13) అనే విద్యార్ధి తప్పిపోగా, విజయనగరం రూరల్ పోలీసులు అతడిని అగర్తలాలో కనుగొని, వారి తల్లిదండ్రులకుజిల్లా పోలీసు కార్యాలయంలో అప్పగించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం తెలిపారు.కోరుకొండ సైనిక్ స్కూలులో ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్ధి ఉత్కర్ష్ బనాక (13) కనిపించుట లేదని సైనిక్ స్కూలు స్టాఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయనగరం రూరల్ పోలీసులు బాయ్ మిస్సింగు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారన్నారు. మోహన్ బనాక, స్మిత దంపతుల కుమారుడు ఉత్కర్ష్. ప్రస్తుతం
కోరుకొండ సైనిక్ స్కూలులో 8వ తరగతి చదువుతూ, సంక్రాంతి సెలవులకు వారింటికి హైదరాబాద్ వెళ్ళారు. సెలవులు
వినియోగించుకున్న తరువాత కోరుకొండ సైనిక్ స్కూలుకు వచ్చేందుకుగాను ఉత్కర్ష్ బనాక జనవరి 18న హైదరాబాద్ నుండి విజయనగరం వచ్చేందుకు నాగావళి ట్రైను ఎక్కారన్నారు. జనవరి 19న సైనిక్ స్కూలుకు సదరు విద్యార్ధి చేరుకోవాల్సి ఉండగా, కుమారుడి నుండి ఎటువంటి సమాచారం లేకపోవడంతో తండ్రి మోహన్ బనాకా సైనికు స్కూలు ఫోను చేయగా, ఇంకనూ ఉత్కర్ష్ బనాక సైనికు స్కూలుకు చేరలేదని తెలపగా, విద్యార్ధి తండ్రి సూచనలతో విజయనగరం రూరల్ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు బాయ్ మిస్సింగు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.
ఈ కేసు విషయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, ఆర్.పి.ఎఫ్, జి.ఆర్.పి. మరియు స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, అన్ని విభాగాలకు అబ్బాయి వివరాలు పంపి, కేసును ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షించారన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది పలు ప్రాంతాల్లో విచారణ చేసి, కనిపించకుండా పోయిన ఉత్కర్షబనాక చివరకు అగర్తలాలో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అబ్బాయి వివరాలను అగర్తలా రైల్వే పోలీసులకు పంపి, వారితో మాట్లాడి, వారి సహకారంతో విజయనగరం తీసుకొని వచ్చామన్నారు. తప్పిపోయిన బాలుడ్ని వారి
సంరక్షణలో తీసుకున్నారన్నారు. అనంతరం, విజయనగరం రూరల్ ఎస్ఐ వి.అశోక్ కుమార్ మరియు సిబ్బంది అగర్తలా వెళ్ళి, అబ్బాయిని విజయనగరం తీసుకొని వచ్చామన్నారు. ఉత్కర్ష్ బనాకను వారి తల్లిదండ్రులు మోహన్ బనాక, స్మితలకు జిల్లా పోలీసు కార్యాలయంలో
అప్పగించడంతో, కథ సుఖాంతం అయ్యిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.
ఈ కేసులో పని చేసిన విజయనగరం రూరల్ ఎస్ఐ వి.అశోక్ కుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పై వివక్షకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపు మేరకు

## మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ధర్నా



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 : కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పట్ల చూపిన వివక్షకు నిర్వహిస్తూ మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా లో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు.సోమవారం ఈ సందర్భంగా జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ...తెలంగాణ పైన కేంద్రం విద్వేషం చూపుతుంది.తెలంగాణ బీజేపీ ఎంపీలు ఇప్పటికైనా గొంతు ఎత్తాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తూప్రాన్ పల్లవి మాడల్ స్కూల్లో వసంత పంచమి పూజలు, అక్షరాభ్యాసం.




గజ్వేల్ నియోజకవర్గం ఫిబ్రవరి, 3. ప్రజాబలం ప్రతినిధి:-మెదక్ జిల్ల గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ పల్లవి మాడల్ స్కూల్లో సోమవారం ఉదయం వసంత పంచమి పురస్కరించుకొని వేధ బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి పలకలు, బలపాలు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్లవి మాడల్ స్కూల్ చైర్మన్ పివి రమణ, ప్రిన్స్ పాల్ శాలిని, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణతా సాధించాలి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### సరస్వతీదేవి కి ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



జగిత్యాల, :సరస్వతీ దేవి ఆశీస్సులతో జగిత్యాల జిల్లాలో పది, ఇంటర్, డిగ్రీ తదితర పరీక్షలు రాసే విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతా సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.వసంత పంచమిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల పట్టణంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కొలువై ఉన్న మహా సరస్వతి దేవికి సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చు మహా సరస్వతి దేవి స్థానికంగా కొలువై ఉండడం జగిత్యాల జిల్లా ప్రజల అదృష్టమన్నారు.పూజా కార్యక్రమాలు గతంలో వైభవంగా నిర్వహించుకున్న విధానమును ప్రశంసిస్తూ రాబోవు కాలంలో ఈ ప్రాంత విద్యార్థులంతా మంచి ఉత్తీర్ణతను పొంది ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనిఅమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.ఆలయ పూజారి విప్ లక్ష్మణ్ కుమార్ గోత్ర నామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు.మహాసరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాభిషేకము చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాలజిల్లా జిల్లా ఆర్ టి ఎ సభ్యులు కమటాల శ్రీనివాస్, ఆలయ నిర్వహకులు మారకైలాసం, కాసం మధు, మంత్రి శ్రీనివాస్, చెట్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందేభారత్ రైళ్లు

### కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్



న్యూఢిల్లీ ఫిబ్రవరి 3 తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందేభారత్ రైళ్లు నడుపుతామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. “ ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తున్నాం. వందేభారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం.తెలంగాణలో 1326 కిమీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉంది. మరో 1026 కిమీ మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటు లోకి తెస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమోభారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ధి పొందనున్నారు. ’’ అని కేంద్ర మంత్రి తెలిపారు.

## తాజా మాజీ 11 వార్డ్ కౌన్సిలర్ బోంది అరుణ వెంకట్ గౌడ్ లకు ఘనంగా సన్మానం.






గజ్వేల్ నియోజకవర్గం ఫిబ్రవరి 3 ప్రజాబలం ప్రతినిధి :-మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లిలో కౌన్సిలర్ శ్రీ బొంది అరుణ వెంకట్ గౌడ్ దంపతులకు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో చేసినటువంటి అభివృద్ధి పనులపై , మరియు కరోనా మహమ్మారి విజ్రూంభించిన సమయంలో కౌన్సిలర్ గారి సేవలు చరిస్మయం అని కొనియాడారు. సంఘం సభ్యులు ఒక్కొక్కరిగా మాట్లాడుతూ ప్రశంసల వర్షం కురిపించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా ఐదేళ్ల సేవలందించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న కౌన్సిలర్ బొంది అరుణ వెంకటగౌడ్ దంపతులను అభినందిస్తూ అంబేద్కర్ సంఘంలోని అన్న తమ్ముళ్లు అక్క చెల్లెలు అందరూ కలిసి శాలువాల, పూలమాలతో,ఘనంగా సన్మానించారు.

## హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ ఎన్ సునీల్ బాబు కి ఆత్మీయ సన్మానం

### డాక్టర్ కొత్వాల్ దయానంద్

### తెలంగాణ స్టేట్ హెూంగార్డ్స్ ప్రెసిడెంట్

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ అధ్యక్షులు డాక్టర్ కొత్వాల్ దయానంద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మీయ మిత్రుడు హైకోర్టు న్యాయవాది డాక్టర్ ఎన్ సునీల్





బాబు ని ఘనంగా శాలువతో సత్కరించిన తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ అధ్యక్షులు డాక్టర్ కొత్వాల్ దయానంద్ . “

అలాగే ఉచితంగా హెూంగార్డ్స్ కు సంబందించిన న్యాయ పరమైన సలహాలు సూచనలు అలాగే అవసరం అనుకుంటే కేస్లను వేయడం కోసం మన తెలంగాణ స్టేట్ హెూంగార్డ్స్ సంఘం నుండి డాక్టర్ ఎన్ సునీల్ బాబు అందిస్తున్న ఉచిత మైన సేవలకు ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ స్టేట్ హెూంగార్డ్స్ అధ్యక్షులు

డాక్టర్ కొత్వాల్ దయానంద్.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన హాజరైన భక్తులు.





నర్సాపూర్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :- కొప్పులపల్లి లో శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా జరిగాయని ఆత్రేయ శర్మ తెలిపారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని కొప్పుల పల్లి గ్రామ శివారులో గౌడ సంఘం కులస్తులు నూతన నిర్మించబడిన శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్రేయ శర్మ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు దేవత పూజ రెండో రోజు రుద్రాహిత చండీయాజ్ఞలు హెూమాలు సాయంకాలం ధాన్య దివాసం పుష్ప దివాసం తో పాటు నేడు అమ్మవారి యంత్ర ప్రతిష్టాపన పూర్ణాహుతి కార్యక్రమాలు తోపాటు నేటితో దిగ్విజయంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన ముగిశాయని ఆత్రేయ శర్మ తెలిపారు.

ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీనియర్ జర్నలిస్ట్ డాక్టరేట్ అవార్డు గ్రహీత జానకిరామ్ గౌడ్ భాస్కర్ గౌడ్, కిషన్ గౌడ్ లతోపాటు కొప్పులపల్లి గౌడ సంఘం నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# తలసేమియా బాధిత పిల్లలకు రక్తదానం.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 ఫిబ్రవరి 2025** కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మణికొండ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీ కమ్యూనిటీ హాల్ లో రక్తదాన శిబిరం నిర్వహించినారు, ఇట్టి శిబిరం ఎర్ర రక్త కణాలలో హిమోగ్లోబిన్ లోపంతో, రక్తహీనతతో, వారసత్వ రక్త రుగ్మత భాదిత తలసేమియా బాధిత పిల్లల సహాయం కొరకు తాను కూడా రక్తదానం చేయడమైనదని ఫౌండేషన్ చైర్ పర్సన్ రూపా రెడ్డి తెలుపుతూ, ఈ శిబిరంలో 34వ పర్యాయం రక్తదానం చేసిన ఉప్పర కిరణ్ కుమార్ తో పాటు సంగం శ్రీకాంత్, రవి సాగర్, ఎల్లస్వామి, భాను చందర్, షేక్ ఆరీఫ్ తది తరులు రక్త దానం చేయడం జరిగినదని ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు నమ్రతా రెడ్డి తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సీతారాం ధూళిపాళ, సీతారాం దాస్, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాయుడు, సుమ నళిని, అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్నాథ్ రెడ్డి, దిలీప్ కక్కడ్ లను సమయోచితంగా సత్కరించడం, రక్త దాతలకు సర్టిఫికెట్లు అందజేయడం, శిబిరంకు కావలసిన ఏర్పాట్లలో సహకరించి కార్యక్రమాన్ని జయప్రదం గావించిన వారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ చేసారు.

# మనసు పొరల్లో నుంచి వచ్చే భావాలే కవితలు.

## నదీ వాక్యం పుస్తకావిష్కరణ సభలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ.

## ఏపీ ఆర్టీఐ కమిషనర్, ప్రముఖ జర్నలిస్ట్ రెహానా రూపొందించిన కవితా సంకలనం పుస్తకాన్ని ఆవిష్కరించిన హర్యానా గవర్నర్.



**హైదరాబాద్‌జితేదీ: 01-02-2025** ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్, ప్రముఖ జర్నలిస్టు రెహానా నదీ కావ్యం పేరుతో రూపొందించిన కవితా సంకలనం పుస్తకాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ..

సాహసం, పరాక్రమం, ధైర్యం, తెగువ వంటి లక్షణాలున్న వాళ్లే రెహానా తరహాలో పాత్రికేయ రంగంలో సక్సెస్ అవుతారన్నారు. సమకాలీన పరిస్థితులు.. తన హృదయాన్ని తాకిన అంశాలతో పాటు ఆర్టీఐ కమిషనరుగా విధులు నిర్వహిస్తూ కూడా ఇలాంటి మంచి పుస్తకాలు రాయడం అరుదుగా ఉంటారని దత్తాత్రేయ అన్నారు..అదీ మహిళ, ముస్లిమ్ మహిళగా లోతైన భావాలతో ఉన్నారన్నారు దత్తాత్రేయ. పుస్తకం చదివాక చాలా సంతోషం కలిగిందని.. కవిత్వం అందరికీ రాదని.. మనసులో నుంచి, భావనలో నుంచి వస్తుందని అభిప్రాయపడ్డారు హర్యానా గవర్నర్. ఇన్ని లక్షణాల కలబోతగా ఉన్న ఉన్న వారికి భగవంతుడు సాయం చేస్తాడని దత్తాత్రేయ పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయాలకు ఆమె రాసిన కవిత్వం అద్దం పడుతోందన్నారు. విలువలతో ఉండాలనే సందేశం తన కవిత్వంలో ఉందని.. రాజకీయ నాయకులు దీన్ని పాటించాలని దత్తాత్రేయ కోరారు. ఓల్డ్ సిటీ లోని చార్మినార్, లాల్ బజార్ వంటి అంశాలపైనా రెహానా రాసిన కవితలు బాగున్నాయన్నారు. నదీ వాక్యం పేరు కూడా చాలా బాగుందని కితాబిచ్చారు దత్తాత్రేయ. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎవరూ సాహసించని విధంగా సరిహద్దుల్లోకి, భూకంపాలు జరిగిన చోటకు వెళ్లి రెహానా రిపోర్ట్ చేసిందన్నారు శ్రీనివాస్ రెడ్డి. అక్కడకు వెళ్లి పనిచేయడం సాహసంతో కూడినదని అంటూ స్త్రీ పురుష భేదం లేకుండా రెహానా పని చేసిందన్నారు. కవిత్వంలోనూ ఎంతో భావ కల్పితంగా రచన, కవిత్వం, జర్నలిజం అయిపోయి ఇప్పుడు సహ చట్టం కమిషనర్ అయ్యారని అభినందించారు శ్రీనివాస్ రెడ్డి. సభకు అధ్యక్షత వహించిన మన తెలంగాణ ఎడిటర్ దేవులపల్లి అమర్ మాట్లాడుతూ.. తనకు కవిత్వంలో ప్రావీణ్యం లేకున్నా.. కవితలను చదివే వాడినని.. రెహానా జర్నలిజంలో రాణించడమే కాకుండా కవితలు రాయడం.. వాటిని సంకలనం రూపంలో పుస్తకం వేయించడం సంతోషించదగ్గ విషయమన్నారు. పుస్తక పరిచయం చేసిన కవి యాకూబ్ రెహానా కవితా సంపుటి నదీ వాక్యం పుస్తకంలోని అంశాలను వివరించారు. సమాజంలోని అన్ని కోణాల్లోనూ విశ్లేషిస్తూ.. ఆమె రాసిన కవితలు అద్భుతమన్నారు కవి యాకూబ్. ఛార్మినార్ ఏ సందర్భంలో ఎలా కన్పిస్తోందోననే విషయాన్ని రెహానా తన కవితల్లో అద్భుతంగా అభివర్ణించారని చెప్పారు కవి యాకూబ్. ఏపీ మీడియా అకాడమీ మాజీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రెహానా రాసిన కవితలతో తనకు శ్రీ శ్రీ కవితలు గుర్తుకు వచ్చాయన్నారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ వల్లీశ్వర్ మాట్లాడుతూ గుంటూరు శేషేంద్ర శర్మ, తిలక్ కవితలను గుర్తు చేసేలా రెహానా కవితలు ఉన్నాయన్నారు. కవి యాకూబ్ చేసిన పుస్తక పరచయంతో ఆమె కవితల వెనుకున్న భావాలు అర్థమయ్యాయన్నారు వల్లీశ్వర్. నేమాని మీడియా హౌస్ ఎండీ నేమాని భాస్కర్ మాట్లాడుతూ.. ఎన్టీవీ రిపోర్టరుగా పని చేసే రోజుల్లో సరిహద్దుల్లో ఉన్న పరిస్థితులను రిపోర్ట్ చేయడానికి ఆమెను ఎంపిక చేశామని గుర్తు చేసుకున్నారు. ఈటీవీ రిపోర్టరుగా ఉన్న సమయంలో ఆమె చేసిన సాహసోపేత కథనాలను చూసి.. ఆమెను సరిహద్దులకు పంపాలని నిర్ణయించినట్టు చెప్పారు నేమాని. సరిహద్దుల్లో ఆమె అనుభవాలను.. ఆమె చూసిన పరిస్థితులను.. వాస్తవాలను వివరిస్తూ పుస్తకం రాస్తే బాగుంటుందని సూచన చేసినట్టు గుర్తు చేసుకున్నారు నేమాని.

ఏపీ ఆర్టీఐ కమిషనర్, రచయిత్రి రెహానా మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన నేపథ్యంలో ఆడపిల్ల చదువుకోవడం కష్టంగా ఉండేదన్నారు. 8వ తరగతిలో మొదటగా కవిత రాశానని గుర్తు చేసుకున్నారు రెహానా. జర్నలిజంలో వచ్చాక కవులు, రచయితలను కలవడంతో రచన, సాహిత్యంలో అవగాహన కలిగిందన్నారు. జర్నలిస్టుగా విభిన్న వర్గాల వారిని చూశానని.. సమాచారం సేకరించే సందర్భంలో భావోద్వేగాలకు గురవుతుంటామని వాటిని కవితలుగా చెబుతుంటానని చెప్పారు.

ప్రతి జీవితంలో సంక్షోభాలు ఉంటాయి. నాకూ ఉంటాయి.. కానీ కవిత ధైర్యం చెప్తుందన్నారు రెహానా.

# జయ విలాసిని డెవలపర్స్ వారి క్యాలెండర్ మరియు నూతన వెంచర్ బ్రోచర్ ను ఆవిష్కరించిన బాలసాని



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 2 (ప్రజాబలం)** ఖమ్మం త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత కుంచపు రాంబాబు గారి మరియు డైరెక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ మరియు నూతన వెంచర్ బ్రోచర్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించి న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మంత్రివర్యులు పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని ని మరియు దయాకర్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జాబిలి హోమ్స్ పార్ట్నర్ సైదులు సీనియర్ డైరెక్టర్ కొండయ్య అనంతరాములు విజయేందర్ సునీల్ కుమార్ అంబాల వెంకటేశ్వర్లు రామారావు రెడ్డి రవి సురేందర్, రాజు కాజా శ్రీకాంత్ ఉమా శంకర్ కిట్టు జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ఊడుగు రమేష్ గౌడ్ పాల్గొన్నారు

# ఘనంగా తాదూరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాదూరి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కొలిచలం పూర్ణచంద్ర రావు సహకారంతో ఘనంగా ప్రభుత్వ హాస్పిటల్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పలువురు మాట్లాడుతూ తాదూరి శ్రీనివాస్ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు అన్నీ దానాలా కంటే అన్న దానం గొప్ప ది అని నిర్వహించామని తెలిపారు శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు దరిపల్లి వీరబాబు రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల సుబ్బారావు దరిపల్లి శ్రీనివాసు పొనుగోటి లక్ష్మణ్ శనగరపు సత్యనారాయణ తిగుళ్ల రామకృష్ణ తదితరులు పాల్గున్నారు

# ఈనెల 6న జరిగే పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం చేయండి

## కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి2 (ప్రజాబలం)** ఖమ్మం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్, కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు, గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని, యాదవుల గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయ వలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ ఏ పార్టీ అయినా అధికారంలోకి రాకముందు యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారే తప్ప యాదవులకు ఎప్పుడు న్యాయం చేయలేదని, యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి, చివరికి మోసం చేస్తున్నారని మనం వాటిని భరించటం మనకు అలవాటైందని ముఖ్యంగా యాదవులు ఐక్యంగా నిలబడి సమస్యలకు పోరాటం చేయకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అని పేర్కొన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని, చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై యుద్ధాన్ని చేస్తామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిమేకల నాగేశ్వరరావు, సోమనబోయిన లింగయ్య మారుతీ ఎట్టయ్య, పొదిలా సతీష్,గోనె వెంకటనారాయణ గజ్జి సూర్య నారాయణ, మెండెం వెంకటేశు గొల్లన వీరభద్రం, నాగన బోయిన నాగరాజు, మాలెపు కృష్ణయ్య, బుర్ర రాధాకృష్ణ, కాశయ్య బొల్లినేని నాగేశ్వరరావు, బట్టు మధు, మాగంటి చందర్ రావు, మాగంటి కేశవరావు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# లక్షల డప్పులు వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ

## ప్రజాస్వామిక వాదులు మనిషికో సంకన డప్పు పెద్ద ఎత్తున తరలి రావాలి

## ......అబ్రహం మాదిగ

## మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు





**సంగారెడ్డి ఫిబ్రవరి 2ప్రజ బలం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ పట్టణంలో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనలో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల భాద్యులు మరియు కార్యవర్గం మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో సంకన డప్పు సద్దిగట్టుకొని పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పక్షాన పిలుపునివ్వడం జరిగింది.

డప్పుల దాతలు :-కె మానయ్య గౌడ్,నామకిరణ్ వైశ్య (నామ సుభద్రమ్మ ట్రస్ట్ ),ప్రవీణ్ కుమార్ లింగాయత్, బి ప్రకాష్ రితిన్స్ అకాడమీ, ఎం యిర్మీయా పాస్టర్స్ కాలనీ అధ్యక్షులు, అల్లూరి వంశీరాజ్ దిశా మెంబెర్, ,బెన్నీ లు. ఈ కార్యక్రమంలో..రాంచందర్ మాదిగ ఎం ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు. ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఇంచార్జి, నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎం రత్నం ఎంజేఫ్ జిల్లా నాయకులు, పద్మారావు ఎం ఎస్ పి జిల్లా సహాయ కార్యదర్శి, కోహిర్, ఝరాసంగం, జహీరాబాద్ మండల అధ్యక్షులు,బి రవికుమార్, మైకల్,టీంకు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుకుమార్, సుదీష్ కుమార్, శ్రీనివాస్, సునీల్, రాజు, సురేష్, రాజు జీవన్, నర్సింలు, ప్రవీణ్, దాస్, రాజేందర్, బబ్లు, బాబు, మొచ్చి సంఘం నాయకులు జనార్దన్, విల్సన్, రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాద సమస్యలు పరిష్కరిస్తా

## త్వరలో న్యాయవాద రక్షణ చట్టం
## అతి త్వరలోనే నూతన లీగల్ సెల్ కమిటీ నియామకం
## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 02 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కృషి చేస్తుందని ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల చిరకాల ఆకాంక్ష న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందుతుందని, ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివిధ పోస్టులను స్థానిక మంత్రుల సహకారంతో త్వరలోనే భర్తీ చేస్తామని, న్యాయవాదులకు ప్రస్తుతం ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానని, ప్రస్తుతం తెలంగాణ బార్ కౌన్సిల్ ఇస్తున్న డెత్ బెన్ఫిట్ నాలుగు లక్షల నుండి 10 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తామని, 41 సి ఆర్ పి సి సవరణలు తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అర్హులైన న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు గత ఆరు నెలల క్రితమే ఖమ్మం జిల్లాలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రద్దయిందని త్వరలోనే భారీ ఎత్తున న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తామన్నారు. న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు రావూరి నరసింహారావు సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కండే వెంకటేశ్వర్లు ట్రెజరర్ ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి , సీనియర్ న్యాయవాది గోవిందరావు ఆవుల అనురాధ వెంకట్ నారాయణ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోన్వాత్ వెంకీయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# మణికొండ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 ఫిబ్రవరి 2025 మణికొండ ప్రభుత్వ పాఠశాల 2002 – 03 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాషా కాలనీ లోని ఏ.కే – ఫంక్షన్ హాల్ లో ముఖ్య అతిథులుగా పూర్వ ఆచార్యులు / ఉపాధ్యాయులు ఎండీ.ఎల్. ఫసియుద్దీన్, యాదగిరి, కమల్ సింగ్, ప్రభావతి, శ్రీదేవి, అనిత, శైలజల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగినదని పూర్వ విద్యార్థులు నవీన్ కుమార్, శ్రీను, సంతోష్, రాఘవేందర్, పద్మారావు, దేవేందర్, రాజు, నర్సింగ్, శ్రీనాథ్, శ్రీకాంత్, కృష్ణ, రమేష్, అనంతరావు, ప్రదీప్ రెడ్డి, శివరాజ్, కుమార్, ఆనంద్, అర్జున్, స్వప్న, విజయలక్ష్మి, సరిత, రాధిక, శోభ, సౌందర్య, విజయనిర్మల, దీప, వీరమణి, రజిని, మాధవి, నాగరాణి, నవనీత తదితరులు తెలియ పరుస్తూ తమ ఆనందానికి అవధులు లేకుండా పోయిందనీ, అప్పుడు ఆడుకున్న ఆటపాటలు, వ్యక్తిగత అనుభూతులు చెప్పుకుంటూ ఒక్క చోటికి చేరి పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారనీ సంతోషంతో వ్యక్తపరిచారు. ఇట్టి సమ్మేళనానికి ఆనాటి ఉపాధ్యాయులు రాక తమకు ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని తెచ్చి పెట్టిందని పలువురు తమ అభిప్రాయాన్ని వెళ్ళ బుచ్చారు.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,డిఆర్ఓ హరిప్రియ



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 3: జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (61 ) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తవక్కల్ హైస్కూల్ లో వసంత పంచమి వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 3** మందమర్రి పట్టణంలోని తవక్కల్ హై స్కూల్ లో సోమవారం వసంత పంచమి పండుగను పురస్కరించుకొని అక్షర అభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న తవక్కల్ గ్రూప్ ఆఫ్ స్కూల్ ఛైర్మెన్ మరియు మంచిర్యాల జిల్లా ట్రస్మ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయించారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పిల్లలూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో వుండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# బిటిబి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



బుద్ధా టివి బ్రాడ్ (బిటిబి) కాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఐదో వసంతంలోకి అడుగుపెడుతున్న నందర్భంగా సంస్థనూతన సంవత్సర క్యాలెండర్-2025 ను చైర్మన్ నతీశెడ్డి, సిఇఒ దుర్గారెడ్డిసోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆవిష్కరించారు. తమ బిటిబి చానల్ త్వరలోనే శాటిలైట్ గ మారనున్నదని వారు తెలిపారు.నిష్ణాతులైన జర్నలిస్టులను తయారు చేయడం తమ ఉద్దేశమన్నారు. దీనిలో భాగంగా బుద్ధా టివి బ్రాడ్ (బిటిబి) కాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జర్నలిజంలో శిక్షణ తరగతులనునిర్వహిస్తూ సర్టిఫికెట్లను ప్రధానంచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నంస్థ రాష్ట్ర ఇడి వీరేశ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శ్రీనివాస్, నేషనల్ పిఆర్ డైరెక్టర్ గంటా స్వామి, ఉమన్ వింగ్ డైరెక్టర్ కల్పనా రెడ్డి, రాష్ట్ర గంగయ్య, ఎపి ఇన్చార్జి పవన్ తదితరులుపాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 3** :ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన క్యాలెండర్ 2025 ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అడిషనల్ కలెక్టర్ సభావాత్ మోతిలాల్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, జిల్లా కో కన్వీనర్ కొల్లూరి రవికుమార్, కోటపల్లి మండల అధ్యక్షులు రాజేందర్, మందమర్రి పట్టణ కో కన్వీనర్ ఉప్పులేటి నరేష్, సునత్కరి మాధురి,పసుల మహేష్ లు పాల్గొన్నారు.

# లక్ష దప్పులు వేలగొంతులు పోస్టర్ ఆవిష్కరణ

## ఫిబ్రవరి 6లోపు ప్రకటించకుంటే తాడో పేడో



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 3:** ఈనెల 7న హైదరాబాదులో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతుల'తో మాదిగల మహోత్తర సాంస్కృతిక ప్రదర్శన పోస్టర్లను కరపత్రాలను సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఆది జాంబవ సంఘం చెన్నూరు మాదిగ యూత్ అసోసియేషన్ నాయకులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ మరియు ఇతర ఎస్సీ కులాలకు తీరని ద్రోహం, మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో లక్ష డప్పుల 'లాంగ్ మార్చ్'జరగబోతున్నద న్నారు. ఇది ప్రపంచచరిత్రలో మునుపెన్నడూ జరగని అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమం అని అందుకు మాదిగలు ఇతర ఎస్సీ కులాలు డప్పులు,ఇతర వాయుద్యాలతో సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముప్పై ఏండ్లుగా సామాజిక న్యాయం కోసం మాదిగలు చేస్తున్న పోరాటానికి అన్ని కులాలు తమ సంఘీభావం ప్రకటించడమే కాకుండా పాలుపంచుకుంటున్నాయని ఇకనైనా స్వార్థపరుల మాటలు నమ్మకుండా ఫిబ్రవరి 7 లోగా ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షడప్పులు తో భూమి ఆకాశం దద్దరిల్లేలా ప్రపంచానికే మాదిగల గోడు వినబడేలా మహోత్తర ప్రదర్శన జరగబోతోందని గుర్తు చేస్తూ అందుకు మాదిగలు ఇతర కులాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జీడి సారంగం మాదిగ, గొల్లపల్లి ఓదెలు మాదిగ, మిట్టపల్లి బాపు మాదిగ, సప్పిడి శ్రీనివాస్ మాదిగ, ఆది జాంబవ సంఘం అధ్యక్షులు కంబాల రాజనర్సు మాదిగ, ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు మాదిగ, ఇరుగురాల వెంకటి మాదిగ, అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్ మాదిగ, చెన్నూరు మాదిగ యూత్ అధ్యక్షులు మంతెన సుమన్ మాదిగ, నాయకులు కాంపెల్లి శ్రీనివాస్ మాదిగ శనివారపు రాజకుమార్ మాదిగ చొప్పదండి స్వామి మాదిగ, పసుల మహేష్ మాదిగ లు పాల్గొన్నారు.



# నిరుపేద యువతి వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయం

రామగుండం నియోజకవర్గం 28వ డివిజన్ వినోబానగర్ కు చెందిన నిరుపేద క్రిస్టియన్ యువతి వివాహానికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. వివాహం సందర్భంగా స్థానిక డివిజన్ బిఆర్ఎస్ పార్టీనాయకులు, ఫౌండేషన్ ఫౌండర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డినీ సాయం అందించాల్సిందిగా అభ్యర్థించారు. వెంటనే స్పందించిన హరీష్ రెడ్డి ఆ మహిళ వివాహానికి ఆర్థిక సాయం వెంటనే అందించాల్సిందిగా వీహెచ్ఆర్ టీం సభ్యులకు సూచించారు. అయన సూచన మేరకు ఆదివారం వినోబా నగర్ లోని యువతి నివాసంలో వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని టీం సభ్యులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా యువతి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి, మా కుటుంబ పరిస్థితిని చూసి మంచి మనసుతో సాయాన్ని అందించిన వీహెచ్ఆర్ ఫౌండేషన్ కి, ఫౌండర్ హరీష్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు, స్థానిక 28 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ డివిజన్ల ఫౌండేషన్ సభ్యులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి, హాఫిజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.



**మెదక్ ప్రజాబలం ప్రతినిది** బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూసినందుకు కేంద్ర మంత్రిలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ గార్లు రాజీనామా చేయాలనీ మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ డిమాండ్ చేశారు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార? గార్లు వెళ్లి ప్రధాన మంత్రి ని, కేంద్ర మంత్రులను కలసిన పట్టించు కోలేదు అని దుయ్య భట్టారు, 8మంది ఎంపీ లు 2కేంద్ర మంత్రులు ఉన్న ఫలితం శూన్యం అని ఆయన అన్నారు, 2ఎంపీ ఉన్న పొరుగు రాష్ట్రము 30,000వేల కోట్లు కేటాయించారు, తెలంగాణ రాష్ట్రము లొ బీజేపీ కి 8ఎంపీ లు 2కేంద్ర మంత్రులను కూడా కేంద్రం పట్టించు కోలేదు అని పేర్కొన్నారు, అందుకే వారు రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసారు, బడ్జెట్ విషయం లొ తమతో కలిసి %దీ=నా% కేంద్రం పై పోరాటం చేయాలన్నారు, రాజకీయ లకు అతీతంగా మోడీ పై యుద్ధం ప్రకటించాలన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం నిరసన తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 3** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరసన తెలుపుతూ సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిజెపి కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, సొత్కు సుదర్శన్, పుల్లూరు లక్ష్మణ్, పైడిమల్ల నర్సింగ్,మంద తిరుమలరెడ్డి లు పత్రికా, మీడియా ముందు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కేవలం కేంద్రం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల మీదనే ఆసక్తి చూపడం విచిత్రం. ఇక్కడే తెలిసింది తెలంగాణ రాష్ట్రం అంటే ఎంత చిన్న చూపు.ఎనిమిది మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కూడా రాష్ట్రం కు న్యాయం చేయకుండా బడ్జెట్ రాకుండా చేసిన కేంద్రానికి హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక తెలంగాణ అభివృద్ధి పథంలో పోవడాన్ని జీర్ణం చేసుకోలేక చేతగాక ఈ బీజేపీ మోడీ ప్రభుత్వం తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెరువట్ల శీను, ఎర్ర రాజు, ఆంజనేయులు, నర్సోజి ప్రభాకర్, జమీల్,గణేష్ ,రంజిత్ శ్రీను, వేణు, రాంబాబు, ప్రదీప్, రవి, రాము, కృష్ణ, గట్ల సారంగపాణి, యువజన నాయకులు రాయబారపు కిరణ్, బియ్యపు రవి కిరణ్ , వడ్లకొండ సునీల్, రాజేష్, శేఖర్, ఉదయ్, సురేందర్,గణేష్ సూరజ్, రాజు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం దారుల సమస్యలపై మంత్రి పొంగులేటి కి వినతి



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి03 (ప్రజాబలం)** ఖమ్మం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కురుమ యాదవుల గొర్రెల పెంపకం దార్ల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, జిల్లా యాదవ ఉద్యోగుల అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు నగదు బదిలీ చేయాలని యాదవుల కు చట్టసభలలో జిల్లా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో యాదవులకు సముచితమైన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఆ ప్రకటించాలని ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని గత ప్రభుత్వం ఎస్ ఆర్ డి పి పథకాన్ని రెండో విడత ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసిందని ఆగిపోయిన వారికి స్కీమును కొనసాగించాలని కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని తదితర సమస్యలపై మంత్రి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దీనికి మంత్రి గారు సానుకూలంగా స్పందించి అతి తొందరలో సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య కనక బండి విజయలక్ష్మి

బమ్మిడి శ్రీనివాస్, నన్నే బోయిన పద్మ,, తుప్పాత్ రవికుమార్ కురుమ, ముత్తయ్య కురుమ, గజ్జి సూరిబాబు యాదవ్ అంగడాల నరసింహారావు, మంద నాగేశ్వరరావు జాల నరసింహారావు పొదిలి సతీష్ బండారు ప్రభాకర్, వాకదాని కోటేశ్వరరావు బొల్లి కొమరయ్య జోనబోయిన పాపయ్య, పొదిలి భూపతి తోడేటి లింగరాజు మారుతి ఎట్టయ్య, కాసు మల్లేష్ మేడిదల మల్లేష్ రాగం బాబురావు, సత్తి వెంకన్న మెండే వెంకటేష్, రాధాకృష్ణ యాదవ్ మరియు తదితర యాదవ నాయకులు పాల్గొన్నారు



# జ్ఞాన సరస్వతి,మహాలక్ష్మి, మహంకాళి అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజల నిర్వహించారు

**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.వసంత పంచమి వేడుకల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీ అవినాశ్ కుమార్, వసంత పంచమి వేడుకల ప్రత్యేకాధికారి,భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్,ఇతర అధికారులు వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా.




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణపై వివక్షకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారి పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు గారి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 2025-26 సంవత్సర ఆర్థిక బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు.రాష్ట్రం నుంచి 8 మంది ఎమ్మెల్యేలు,8 ఎంపీలు ఉన్నా కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవ చేశారు.తెలంగాణ నుంచి జీఎస్టీ,ఇతర పన్నుల రూపంలో సుమారు రూ.లక్ష వేల కోట్ల రూపాయిలు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు తిరిగి ఇవ్వపోవడం బాధాకరం అని అన్నారు.బీజేపీ పాలిత ప్రాంతాల రాష్ట్రాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో.గ్రంధాలయ చైర్మన్ అర్జుమన్ అలీ.మాజీ మున్సిపల్ చైర్మన్. అప్పల గణేష్ చక్రవర్తి. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు.చిన్ను. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తూప్రాన్ శివాలయంలో శివ పార్వతుల కళ్యాణం. అంగరంగ వైభవంగా వసంత పంచమి వేడుకలు.




**తూప్రాన్, ఫిబ్రవరి, 3. ప్రాజబలం ప్రతినిధి.** మెదక్ జిల్లా వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం ఉదయం తూప్రాన్ శివాలయంలో శివ పార్వతుల కళ్యాణం కమనీయంగా అంగరంగ వైభవంగా కనులవిందుగా నిర్వహించారు. ముందుగా ఎదుర్కోలు కళ్యాణ తతంగం నిర్వహించి మంటపం కు శివ పార్వతుల ను తరలించి అంగరంగ వైభవంగా కనుల పండువగా శ్రీశ్రీశ్రీ శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, ఆలయ ధర్మకర్తలు బజారు రమేష్, రూపేష్, సురేష్, విష్వరాజు, రవీందర్, చక్రవర్తి, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, తిమ్మాపురం నర్సింలు, బోల్లు నాగులు, మక్కల రాములు సెట్, నేతి కృష్ణమూర్తి గుప్త, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను బాల కార్మికులుగా మార్చద్దు.. వారికి మంచి విద్యను అందించండి

సిద్దిపేట వర్గల్ మండలం వసంత పంచమి సందర్భంగా విద్యా సరస్వతి అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వసంత పంచమి పర్వదినాన వర్గల్ విద్యా సరస్వతి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. తెలంగాణలో ప్రతిబిడ్డ ఉన్నత విద్యావంతులై దేశంలో అన్ని రంగాల్లో ముందుండాలని ఆ సరస్వతి అమ్మవారిని ప్రార్థించా. ప్రభుత్వం పక్షాన ప్రతి ఒక్కరికి విద్య అందడానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నా. సరస్వతి అమ్మవారి ఆలయం నుండి తల్లిదండ్రులకు విజ్ఞప్తి మీ పిల్లలకు చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుంది వారిని మంచిగా చదివించండి. మన రాష్ట్రంలో రెండు సరస్వతి అమ్మవారి ఆలయాలు బాసర ,వర్గల్ లో ఉన్నాయి. ప్రభుత్వం ఈ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు.

ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాం. ఆర్థిక ఇబ్బందుల వల్ల చదివించలేదు అనే పరిస్థితి రావద్దు. .గురుకులాలు ఉన్నాయి. పిల్లలను బాల కార్మికులుగా మార్చద్దు.. వారికి మంచి విద్యను అందించండని అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com